
ఆంధ్రజ్యోతి
****
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శుక్రవారం 27 జూన్ 2025



చికెన్ ధరలు	
లైవ్	125
డ్రెస్	180
స్కిన్‌లెస్	210
గుడ్డు డజన్	72
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	35.0
కనిష్ఠం	22.0

కృష్ణా జలాలను చౌటుప్పల్, నారాయణపురానికి మళ్లించాలి

● మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

గంజాయి ముఠా అరెస్టు

● 4.46కేజీల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం

ఇన్‌చార్జి మంత్రికి కీలక బాధ్యతలు

- స్థానిక ఎన్నికల్లో 90శాతం విజయం సాధించడమే లక్ష్యం
- పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల జాబితా ఖరారుపై సీఎం సూచనలు
- ఉమ్మడి జిల్లా మంత్రులతో కలిసి పార్టీని దూకుడుగా తీసుకెళ్లే వ్యూహం

నల్లగొండ, జూన్ 26(ఆంధ్రజ్యోతిప్రతినిధి): ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమితులైన దళిత అభివృద్ధి, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరున్న జిల్లాలో సీనియర్ మంత్రులతో పాటు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సమన్వయం చేయడం, పార్టీ సంస్థాగత కమిటీలు, నామినేటెడ్ పదవులకు అభ్యర్థుల జాబితా రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఆదేశించడంతో కీలకమైన నియామకాలపై ఆయన దృష్టిసారించాల్సి ఉంది. అదేవిధంగా రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు 90శాతం గెలుపొందేలా వ్యూహాన్ని రూపొందించి అమలు చేయాలని సీఎం, పార్టీ అధిష్ఠానం జిల్లా ఇన్‌చార్జి మంత్రులపై బాధ్యత పెట్టడంతో వాటి అమలుకు జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణ్‌కుమార్‌కు కీలకమైన నల్లగొండ జిల్లా ఇన్‌చార్జిగా నియమించడం ఆయన సమర్థతపై సీఎం, మంత్రులు, పార్టీ అధిష్ఠానానికి ఉన్న నమ్మకంగా పలువురు చెబుతున్నారు.

పార్టీ, నామినేటెడ్ పదవులపై పలువురి ఆశలు

ఉమ్మడి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ 90 శాతం స్ట్రైక్ రేట్

మిగతా 7వ పేజీలో...



విశ్రాంతి తీసుకున్నా వెంటాడిన ప్రమాదం

కోదాడటౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఓ గంజాయి కేసులో నిందితుడిని పట్టుకునేందుకు కారులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బుధవారం రాత్రి బయల్దేరిన పోలీసులు మార్గమధ్యలో విజయవాడ-హైదరాబాద్ 65వ నెంబరు జాతీయ రహదారి చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద గంటపాటు విశ్రాంతి తీసుకున్నారు. ఆ తరువాత బయల్దేరగా, గురువారం సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలోని దుర్గాపురానికి చేరుకునే సమయంలో ముందు అతి వేగంగా వెళుతున్న లారీ ఒక్కసారిగా ఎడమ నుంచి కుడి వైపునకు వచ్చింది. దీంతో లారీ వెనుకగా ఉన్న పోలీసు వాహనం లారీని ఢీకొట్టింది. ఈ ఘటనతో కారులో ఉన్న ఎస్‌ఐ అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.



సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో జరిగిన ప్రమాదంలో నుజ్జయిన వాహనం

భవిత కేంద్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



జిల్లా కేంద్రంలో భవిత కేంద్రాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ఆదివాసీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్



సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాదీ కార్యకర్తల సమ్మేళనంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్, పాల్గొన్న ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, బీఎల్‌ఆర్

ఇందిరమ్మ ఇళ్లకు ధరాఘాతం



భువనగిరిలో పిల్లర్ల దశలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు

- పెరిగిన కూలి రేట్లు, నిర్మాణ సామగ్రి ధరలు
- లబ్ధిదారులపై ఆర్థిక భారం

భువనగిరి టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో అర్హులైన పేదల సొంత ఇంటి కల నెరవేరనుంది. దీంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతుండగా, ఈ పథకం ప్రారంభమైన వెంటనే పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు, కూలి రేట్లతో లబ్ధిదారులు ఆర్థిక భారానికి గురవుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షలు సరిపోకపోవడం లేదని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. చేసేది లేక ఇంటికోసం బంగారాన్ని తాకట్టు పెడుతుండగా, మరికొందరు అధిక వడ్డీతో అప్పు చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం ప్రభుత్వం ఇస్తున్న రూ.5లక్షలతో నివసించేందుకు సరిపడేలా ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవచ్చని, అదనపు వసతుల పేరుతో అప్పులపాలు కావొద్దని సూచిస్తున్నారు.

పెరిగిన ధరలు

ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభమైన వెంటనే నిర్మాణ సామగ్రి ధరలు, తాపీ మేస్త్రీ, లేబర్ కూలి పెరిగింది. బిల్డర్స్ కూడా స్క్వేర్ ఫీట్ ధరలను పెంచారు. దీంతో లబ్ధిదారులపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. అలాగే బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు, వర్షాకాలం సమీపిస్తుండటంతో ఆ రాష్ట్రానికి చెందిన కూలీలు, తాపీ మేస్త్రీలు ఇటీవలే సొంత గ్రామాలకు పయనమయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వలస కూలీల్లో అధిక సంఖ్యలో ఉన్న బీహార్ వాసులు స్వగ్రామాలకు వెళ్తుండటంతో తాపీ మేస్త్రీల, కూలీల కొరత ఏర్పడింది. ఇదే అదనుగా ఒడిశా, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాల వలస, స్థానిక కూలీలు రేట్లను పెంచేశారు.

తప్పని అప్పు

ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల్లో మెజార్టీ పేదలే. కొద్దిమంది మధ్యతరగతి ప్రజలు ఉన్నారు. ఇందిరమ్మ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నారు. 400-600 ఫీట్లలోపే ఇందిరమ్మ ఇంటిని నిర్మించాలని నిబంధనలు స్పష్టం చేస్తుండగా, ప్రభుత్వం ఇస్తున్న రూ.5లక్షలకు మరింత జోడిస్తే

మిగతా 6వ పేజీలో...

పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు ఇలా..

సామగ్రి	పాత ధర	కొత్తధర
దొడ్డుకంకర (ట్రక్కు)	రూ.1800	రూ.2500
సన్న కంకర (ట్రక్కు)	రూ.2800	రూ.3000
స్టీల్ (కిలో)	రూ.56	రూ.63
ఇసుక (టన్ను)	రూ.1400	రూ.1700
ఇటుక (ఒకటి)	రూ.7	రూ.8
లేబర్	రూ.800	రూ.1000
తాపీ మేస్త్రీ	రూ.1200	రూ.1300

● బిల్డర్లు నిర్మాణ సామగ్రి, నాణ్యత ఆధారంగా స్క్వేర్ ఫీట్‌పై రూ.200 వరకు ధర పెంచారు. తాపీ మేస్త్రీ స్క్వేర్ ఫీట్ ధరను రూ.20 నుంచి రూ.30 వరకు పెంచారు.

● ధరలు పెంచితే చర్యలు

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అందరూ సహకరించాలి. కానీ ఉద్దేశపూర్వకంగా భవన నిర్మాణ సామగ్రి ధరలు పెంచితే కఠిన చర్యలు తీసుకుంటాం. తాపీ మేస్త్రీలు, లేబర్ పాత కూలీ రేట్లతోనే పనులు చేయాలి. అలాగే అదనపు నిర్మాణం పేరుతో అప్పులపాలు కావద్దు. ప్రభుత్వం ఇస్తున్న రూ.5లక్షలతో నివసించడానికి యోగ్యమైన ఇంటిని నిర్మించుకోవచ్చు. ఈ మేరకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ సామగ్రి ధరలను నిరంతరం పర్యవేక్షిస్తాం.

ఎం.హనుమంతరావు, యాదాద్రి జిల్లా కలెక్టర్



రైతు భరోసాలో కోత

● రెండు, మూడు సర్వేనంబర్లు ఉంటే కొందరికి ఒకదానికే జమ
● కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం



వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతుభరోసా కింద తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లు విడుదల చేశామని ప్రభుత్వం చెబుతోంది. రైతులందరికీ ఎకరాకు రూ.6 వేల చొప్పున సాగుయోగ్యమైన భూమి మొత్తానికి రైతు భరోసా ఇచ్చామని పేర్కొంటోంది. ఉన్న భూమి మొత్తానికి ఇవ్వకుండా కొద్ది భూమికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని కొందరు రైతులు చెబుతున్నారు.

(ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

రూ.5800 మాత్రమే పడ్డాయి



నాకు 2.10 ఎకరాల పొలం ఉంది. గత సీజన్ రూ.12వేల పైచిలుకు రైతు భరోసా డబ్బులు అకౌంట్లో పడ్డాయి. ప్రస్తుత సీజన్‌లో 2.10 ఎకరాల పొలానికి కేవలం రూ.5800 మాత్రమే జమ అయ్యాయి.

లోడి మణికంఠ, రైతు, ఆత్మకూరు(ఎం)

● మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న యువకులు, విద్యార్థులు. ఈ ర్యాలీలో మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, తదితరులు పాల్గొన్నారు.

అసైదులా హారతి

● నేటి నుంచి మొహర్రం ● జూలై 6న అసూర



నిరంతర శ్రమతోనే విజయాలు

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నిరంతర శ్రమతోనే విజయాలు సాధ్యమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఎంజీయూ, 21సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని వీసీ అల్తాఫ్ హుస్సేన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చంచల స్వభావాన్ని వీడి స్పష్టమైన అవగాహన, నిరంతర పరిశ్రమతో విజయాలు అందుకోవాలన్నారు. వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతరం అధ్యయనంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సంస్థ చైర్మన్ కృష్ణప్రదీప్, చీఫ్ మెంటర్ భవాని శంకరు మాట్లాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆలువాల రవి, స్టూడెంట్ వెల్ఫేర్, ఇండస్ట్రీ కనెక్ట్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్.సుధారాణి, కె.అరుణప్రియ, ప్రేమ్‌సాగర్, మద్దిలేటి, లక్ష్మీప్రభ, అనితాకుమారి, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

ముందస్తుగా మూత వేసి

- రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు
- నల్లగొండలో ముందస్తుగా దుకాణాలు మూసేసిన ఏజెంట్లు



రాష్ట్రంలో ఏసీబీల తనిఖీల నేపథ్యంలో నల్లగొండలో దుకాణాలు మూసివేసిన ఏజెంట్లు

నల్లగొండ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 18 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు రవాణాశాఖ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో నల్లగొండతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్టీవో కార్యాలయం వద్ద ఉన్న ఏజెంట్లు తమ దుకాణాలు(ఆఫీస్‌లు) మూసివేసి వెళ్లిపోయారు. ఇతర ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఆర్టీవో కార్యాలయంలో వివిధ పనులపై తిరుగుతున్న ఏజెంట్లను పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. దీంతో గురువారం నల్లగొండలోని కార్యాలయం ఎదుట ఉన్న ఏజెంట్లు సైతం తమకు ఇబ్బందులు తలెత్తుతాయని భావించి వారి వారి కార్యాలయాలను మూసి వేశారు. ఆర్టీవో కార్యాలయంలోకి ఏజెంట్లు వెళ్లిన సమయంలో ఏసీబీ అధికారులు వస్తే అదుపులోకి తీసుకోవడమే కాకుండా వారి వద్ద ఉన్న ఫైళ్లను, డబ్బులను కూడా స్వాధీనం చేసుకునే అవకాశాలు ఉంటాయి. దీనికి తోడు ఏజెంట్ల కార్యాలయాలపై కూడా దాడులు చేస్తారని తెలియడంతో వారు దుకాణాలు మూసి వెళ్లిపోయారు. కొద్ది రోజుల క్రితం దామరచర్ల మండలం వాడపల్లి చెక్‌పోస్టు వద్ద ఏసీబీ అధికారులు తనిఖీలు చేసిన సమయంలో జిల్లాలోని ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఉన్నతాధికారుల నుంచి సమాచారం సేకరించినట్లు చర్చ సాగింది. ఆ సమయంలో సైతం ఏజెంట్లు ఆర్టీవో కార్యాలయంలోకి వెళ్లకుండా జాగ్రత్తపడ్డారు. వాస్తవానికి కార్యాలయం ఎదుట ఉన్న ఏజెంట్లు వాహనదారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే గత కొన్నాళ్లుగా నల్లగొండలోని జిల్లా ఆర్టీవో కార్యాలయంలోకి డీటీసీ శ్రీవాణితో పాటు డీటీవో లావణ్య ఏజెంట్లను కార్యాలయంలోకి అనుమతించకుండా అడ్డుకట్ట వేసి శాఖపర చర్యలు తీసుకుంటున్నారు. వాహనదారులు ఏజెంట్లను ఆశ్రయించకుండా స్వయంగా వచ్చి కార్యాలయంలో లైసెన్సులతో పాటు ఆర్సీలు, ఇతర పనులు చేయించుకోవాలని, ఏజెంట్లకు డబ్బు ఇచ్చి ఆర్థికంగా నష్టపోవద్దని స్పష్టంగా చెబుతున్నారు. కేవలం ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులను చెల్లించి పనులు చేయించుకోవాలని సూచిస్తున్నారు. నాలుగైదు రోజులుగా మరింత సీరియస్‌గా ఏజెంట్లను కార్యాలయంలోకి అనుమతించకుండా నియంత్రిస్తూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంపై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏజెంట్లు ఫీజులకు మించి అత్యధికంగా వసూలు చేస్తున్నట్లు డీటీసీ, డీటీవో దృష్టికి రావడంతో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

ఆధార్ అప్‌డేట్ లేదని బస్సు నుంచి మహిళల దించివేత

- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వైనం
- వాస్తవం కాదంటున్న ఆర్టీసీ అధికారులు

నల్లగొండ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట, నల్లగొండల మధ్య మరొకసారి ఆర్టీసీ బస్సులో వింత సమస్య ఎదురైంది. కొద్ది రోజుల క్రితం ఇదే రూట్‌లో ఓ మహిళ కల్లును తీసుకువెళుతుండగా మహిళ కండక్టర్‌తో పాటు డ్రైవర్ బస్సు నుంచి ఆ మహిళను దించి వేశారు. దీంతో సదరు మహిళ బస్సుకు అడ్డంగా నిలబడి ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. తాజాగా గురువారం నాడు సూర్యాపేట, నల్లగొండల మధ్య ఓ బస్సులో ప్రయాణిస్తున్న చంటిబిడ్డ తల్లితో పాటు మరో ముగ్గురు మహిళలను ఆధార్ అప్‌డేట్ లేదంటూ బస్సు నుంచి దింపినట్లు సమాచారం. హైవేపై వారిని దించి వెళ్లడంతో వారు ఓ వీడియోను విడుదల చేశారు. చిన్న పిల్ల తల్లితో పాటు మరో ముగ్గురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కండక్టర్ కావాలనే తమను హైవేపై దించి వేశాడని, ఈ హైవేపై ఎక్కువ సంఖ్యలో లారీలు వెళుతుంటే తాము ఇబ్బంది ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. ఆపరేషన్ అయిన మహిళ ఉన్నప్పటికీ ఇలా దించివేయడం ఎంత వరకు సమంజసమని, ఉచిత బస్సు తమను ఇబ్బందులకు గురి చేస్తోందని, ఇదేమి రాజ్యమంటూ ప్రశ్నించడం విశేషం. ఈ విషయంపై ఆర్టీసీ ఆర్‌ఎం జానిరెడ్డిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా తనకు కూడా వాట్సాప్ ఆ వీడియో వచ్చిందని అయితే అది నిజంగా జరిగిన సంఘటనలాగా కనిపించడం లేదన్నారు. ఈ విషయంపై తాను వాట్సాప్‌లో వీడియో చూడటం తప్ప ఫిర్యాదు ఏమీ రాలేదన్నారు. అయితే ఆధార్‌లో చిన్ననాటి ఫొటోలు ఉండటం వల్ల ఇబ్బందులు వస్తాయని, ఆధార్ కూడా సరిచేసుకోవాలన్నారు. ఒకవేళ కండక్టర్ ఆధార్ సరిగ్గా లేకున్నా, ఆధార్ కార్డు లేకున్నా ఉచిత ప్రయాణానికి అనుమతిస్తే వారి ఉద్యోగం పోయే ప్రమాదం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు సరియైన ఆధార్ కార్డు ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ (కలెక్టరేట్), జూన్ 26 (ఆంధ్రజ్యోతి): భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 14లోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను సమీక్షిస్తామన్నారు. ఆర్డీవోలు దరఖాస్తులు ఎక్కువగా ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఫైళ్లను వెంటనే అదనపు కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో 45,313 దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటినీ ఆగస్టు 14 లోగా పరిష్కరించాలన్నారు. ముందుగా దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అర్హత ఉన్న వాటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతీ దరఖాస్తుదారుకు నోటీసు జారీచేసి విచారణ నిర్వహించిన అనంతరం వారం రోజుల సమయం ఇచ్చి పరిష్కరించాలన్నారు. వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు నోటీస్ బోర్డులో అతికించాలన్నారు. మండలాల వారీగా ఇద్దరు సభ్యులతో ఉన్న కమిటీలను ఇదివరకే ఏర్పాటు చేశామని, ఈ కమిటీలను చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం దరఖాస్తుల్లో 15,000 మిస్సింగ్ సర్వే నంబర్లకు సంబంధించి ఉన్నాయన్నారు. వీటి పరిష్కారంకోసం మండలానికి మూడు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. తహసీల్దార్, సర్వేయర్, ఆర్‌ఐతో కూడిన ఈ మూడు బృందాలు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేసేలా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్ పర్యటన

హుజూర్‌నగర్‌ పాలకవీడు, జూన్‌ 26 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 11.45 గంటలకు హైదరాబాద్‌ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 12.30కి జాన్‌పహాడ్‌ ఎత్తిపోతల పథకం వద్ద దిగనున్నారు. జాన్‌పాడ్‌ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించనున్నారు. అక్కడి నుంచి బెట్టెతండా ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించనున్నారు. అనంతరం 1.45కు హెలికాప్టర్‌ ద్వారా బెట్టెతండా నుంచి మధ్యాహ్నా 2 గంటలకు హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాల ఆవరణలో దిగనున్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్‌ కళాశాలల భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం చింతలపాలెం మండలంలోని నక్కగూడెం, రాజీవ్‌గాంధీ ఎత్తిపోతల, చింతలపాలెం మండలం ముక్త్యాల బ్రాంచ్‌ లిఫ్ట్‌ ఇరిగేషన్‌ పనులను పరిశీలించి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. రెడ్లకుంట ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్నారు. సాయంత్రం హుజూర్‌నగర్‌ నియోజర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. అదేవిధంగా పాలకవీడు మండలంలో అభివృద్ధి పనులను పరిశీలించనున్నట్లు కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు మాలోతు మోతీలాల్‌ తెలిపారు.

రైతు భరోసాలో కోత

● రెండు, మూడు సర్వేనంబర్లు ఉంటే కొందరికి ఒకదానికే జమ చేశారంటున్న రైతులు ● కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం

మోత్కూరు, జూన్‌ 26(ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతుభరోసా కింద తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లు విడుదల చేశామని ప్రభుత్వం చెబుతోంది. అయితే వానాకాలం రైతుభరోసాలోనూ గందరగోళం నెలకొంది. గత వానాకాలం(2024-25) ఇవ్వకుండా నిలిపివేసి, గత యాసంగి(2024-25) నాలుగు ఎకరాల వరకే రైతుభరోసా సాయం అందించి నిలిపివేసింది. ఈ వానాకాలం (2025-26) సీజన్‌కు రైతులందరికీ ఎకరాకు రూ.6 వేల చొప్పున సాగుయోగ్యమైన భూమి మొత్తానికి రైతుభరోసా ఇచ్చామని ప్రభుత్వం చెబుతోంది. రైతు భరోసా విజయోత్సవాల పేరిట ఈనెల 24న సంబరాలు కూడా నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉంది. ఉన్న భూమి మొత్తానికి ఇవ్వకుండా కొద్దిభూమికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని కొందరు రైతులు చెబుతున్నారు. తమకు రెండు, మూడు సర్వేనంబర్లలో భూమి ఉంటే భూమి ఉన్న సర్వేనంబరులోని భూమికి రైతుభరోసా ఇచ్చి, మిగతా సర్వేనంబర్లలోని భూమికి డబ్బులు జమ చేయలేదని రైతులు పేర్కొంటున్నారు. రైతు భరోసా కోతపడిన వారిలో ఎక్కువగా సన్న, చిన్నకారు రైతులే ఉన్నారు. దీంతో ఎంఏవో, ఏఈవోల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది.

ప్రభుత్వం చెప్పిందొకటి.. చేస్తున్నది మరోటి

ఎన్నికల సందర్భంగా ఎకరాకు రూ.15వేలు రైతుభరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్‌ అధికారంలోకి వచ్చాక రైతుభరోసా ఎలా ఇవ్వాలన్నది నిర్ణయించడానికి ప్రభుత్వం సబ్‌కమిటీ వేసి, మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు రైతులు, రైతు సంఘాలతో సభలు, సమావేశాలు నిర్వహించి విధివిధానాలు ఖరారు చేసింది. తర్వాత వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులతో సర్వే చేయించి వెంచర్లు, రాళ్లు, రప్పలు ఉండి సాగు యోగ్యం కాని భూములను గుర్తించారు. రైతుకు ఎంత భూమి ఉన్నా సాగుకు యోగ్యమైన భూమి సీజన్‌కు ఎకరాకు రూ.6వేల చొప్పున సాయం అందిస్తామని సదస్సుల్లో పాల్గొన్న కలెక్టర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రకటించారు. గత యాసంగి సీజన్‌ గత జనవరి 26న రైతు భరోసా సాయం రైతుల బ్యాంకు ఖాతాల్లో నాలుగు ఎకరాల వరకే ఇచ్చి నిలిపివేశారు.



అప్పుడెప్పుడో సాగు చేయక పోవడంతో...

2021 నుంచి ఇప్పటి వరకు కాలం కాక(వర్షాలు కురియక), రైతుకు వీలు పడక దున్నకుంటే ఇప్పుడు రైతుభరోసా రాలేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ వానకాలం సీజన్‌కు ప్రభుత్వం రైతుభరోసా డబ్బులు ఇస్తోందని, తాము పంటలు సాగు చేస్తున్నా ఎందుకు జమచేయలేదని రైతులు అడిగితే అధికారులు సమాధానం చెప్పలేక తలలు పట్టుకుంటున్నారు. అప్పుడెప్పుడో సాగు చేయక పోవడాన్ని ఈ సీజన్‌కు ఎలా ప్రామాణికంగా తీసుకుంటారని రైతులు ప్రశ్నిస్తే తెలియదంటున్నారు. సాగు యోగ్యమైన భూమి మొత్తానికి ఇస్తామని చెప్పింది కదా అంటే.. అవునంటూనే గతంలో పంట సాగు చేయకపోవడాన్ని ప్రామాణికంగా తీసుకోవాలన్న నిబంధనేది తమకు వచ్చిన జీవోలో లేదని అధికారులు పేర్కొంటున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగితే తమకు కూడా ఏమీ తెలియదని, ఈ విషయాన్ని వీడియో కాన్ఫరెన్సులో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం, ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలని సమాధానం చెబుతున్నారు. సాగు యోగ్యమైన భూమి మొత్తానికి రైతు భరోసా ఇవ్వకుండా కొద్ది భూమికే రైతుభరోసా అందిన రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుని, మిగతా భూమి సాగు యోగ్యమైనదా కాదా పరిశీలించి రైతుభరోసా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

2.24 ఎకరాలు ఉంటే.. 0.32 గుంటలకే ఇచ్చారు



నాకు కొండగడప గ్రామంలో సర్వే నంబర్‌ 419లో 1.3250 ఎకరాలు, 422/1 సర్వేనంబరులో 0.3225 ఎకరాల భూమి ఉంది. ప్రతి ఏడు సాగు చేస్తున్న. యాసంగిలో రైతుభరోసా మొత్తానికి వచ్చింది. ఈ వానాకాలం సీజన్‌కు ఎ.0.3225 గుంటలకు రూ.4,847లు మాత్రమే నా ఖాతాలో జమ అయ్యాయి. స్థానిక వ్యవసాయ అధికారులను అడిగితే 2021 నుంచి ఇప్పటి వరకు కాస్తు వివరాలు తీసుకున్నారని, గతంలో ఎప్పుడైనా పంట వేయనట్టుంది, అందుకే రాలేదని చెప్పారు. గతంలో వేసిన పంటకు రైతుభరోసా ఇవ్వడం లేదు కాదా.. ఈ వానాకాలం సీజన్‌కు ఇస్తున్నందున మిగతా భూమికి కూడా ఇవ్వాలి.

● కె. భారతమ్మ, మహిళా రైతు, మోత్కూరు, యాదాద్రిభువనగిరి జిల్లా.

8.30 ఎకరాలు ఉంటే.. 2.22 ఎకరాలకు రైతుభరోసా ఇచ్చారు



నాకు మోత్కూరులో సర్వేనంబరు 381/ఊ/2లో ఒక ఎకరం, 382ఈలో 2.0650, 382ఇలో 2.0650, 387/అ/ 1/2లో 1.1125, 387/అ/1/1లో 1.1125, 648/1లో 0.3600 చొప్పున మొత్తం 8.3150 ఎకరాల భూమి ఉంది. ఏటా సాగు చేస్తున్నాను. గత యాసంగికి రైతుభరోసా అందలేదు. ఈ వానాకాలం సర్వేనంబరు 387లో రెండు నంబర్లలో కలిపి ఉన్న భూమి 2.2250 ఎకరాలకు రూ.15,375 వచ్చాయి. మిగతా సర్వే నంబర్లలో ఉన్న 6.0900 ఎకరాలకు రైతు భరోసా రాలేదు. వ్యవసాయ అధికారులను అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదు.

● ఎండీ. అబ్దుల్‌ నబి, రైతు, మోత్కూరు, యాదాద్రిభువనగిరి జిల్లా.

గత యాసంగి, ఇప్పుడూ రైతుభరోసా రాలేదు



నాకు తుంగతుర్తిలో మూడు ఎకరాల భూమి ఉంది. కాంగ్రెస్‌ ప్రభుత్వం గత యాసంగి రూ.6 వేల చొప్పున నాలుగు ఎకరాల వరకు రైతు భరోసా ఇచ్చినప్పుడు రాలేదు. ఈ వానాకాలం రైతుభరోసా రాలేదు. గత యాసంగి రైతు భరోసా అందనప్పుడు తహసీల్దార్‌, ఏవోకు ఫిర్యాదు చేస్తే వారు రికార్డులు సరిగానే ఉన్నాయన్నారు. నేను సీసీఎల్‌ఏకు వెళ్లి కూడా అడిగాను అక్కడా రికార్డు సరిగానే ఉందన్నారు. నాకు భూమి ఉన్న సర్వే నంబరులోనే నా కుమారునికి, అన్నకు భూమి ఉండగా వారికి రైతు భరోసా వస్తుండగా నాకు మాత్రం రావడం లేదు. నాలాగా ఇంకా చాలామంది రైతులు ఉన్నారు.

● శంకరమంచి రవిశర్మ, రైతు, తుంగతుర్తి, యాదాద్రిభువనగిరి జిల్లా

పాముకాటుతో వృద్ధురాలు మృతి



రామన్నపేట, జూన్‌ 26 (ఆంధ్రజ్యోతి): పాముకాటుతో వృద్ధురాలు మృతిచెందింది. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలో గురువారం జరిగింది. గ్రామస్థులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన గట్టు చంద్రమ్మ (75) గురువారం మధ్యాహ్నం ఇంటి పక్కన చెట్టు వద్ద కూర్చుని ఉండగా చెట్టుపై నుంచి పాము ఆమెపై పడి కాటు వేసింది. చుట్టు పక్కల వెంటనే రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతూ చంద్రమ్మ మృతిచెందింది.

కుటుంబకలహాలతో వ్యక్తి ఆత్మహత్య

అడ్డగూడూరు, జూన్‌ 26(ఆంధ్రజ్యోతి): కుటుంబకలహాలతో మనస్తాపం చెందిన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని ధర్మాపురం గ్రామంలో గురువారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోటమర్తి గ్రామానికి చెందిన బురుగుల సోమయ్య(42)కు 23 సంవత్సరాల క్రితం మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన యాదమ్మతో వివాహం జరిగింది. వారికి కుమారుడు, కూమారుడు ఉన్నారు. సోమయ్య మద్యానికి బానిసై తన భార్య యాదమ్మతో తరుచూ గొడవ పడేవాడు. దీంతో తన పిల్లలతో కలిసి ఆమె ధర్మారం గ్రామంలోని తన తల్లి ఉంటుంది. నెల రోజుల క్రితం ధర్మారంలో కొడుకు నిశ్చితార్థానికి వచ్చాడు. సోమయ్య 15రోజులు అక్కడే ఉండి భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. బుధవారం రాత్రి ధర్మారానికి వచ్చిన సోమయ్య రాత్రి భోజనం చేసి కుటుంబసభ్యులతో కలిసి నిద్రించాడు. గురువారం ఉదయం భార్య నిద్రలేచి చూడగా సోమయ్య ఇంట్లో ఉన్న జామచెట్టుకు చీరతో ఉరే వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చూసిన భార్య కేకలు వేయగా ఇరుగు పొరుగు వచ్చి కిందికి దించారు. అప్పటికే యాదయ్య మృతిచెంది ఉన్నాడు. తన భర్త మద్యానికి బానిసయ్యాడని, కుటుబ సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటొరెడ్డి తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

భువనగిరి రూరల్‌, జూన్‌ 26(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఆవు మృతిచెందింది. ఈ సంఘటన గురువారం సాయంత్రం మండలంలోని కూనూరులో జరిగింది. పాడి రైతు కుశికప్పల ఉప్పలయ్యకు చెందిన పాడి ఆవు రోజు వారిగా మేత మేస్తుండడంతో విద్యుత్‌ తీగలు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఆవు విలువ సుమారు రూ.1.50లక్షలు ఉంటుందని రైతు తెలిపాడు.

గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్టు



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

● 4.46 కిలోల గంజాయి, సెల్‌ఫోన్‌ స్వాధీనం

నల్లగొండ క్రైం, జూన్‌ 26 (ఆంధ్రజ్యోతి): వ్యసనాలకు బానిసై సులభ మార్గంలో డబ్బులు సంపాదింలని ఇతర ప్రాంతాల నుంచి గంజాయి కొనుగోలు చేసి సేవించడంతో పాటు ఇతరులకు విక్రయిస్తున్న ముఠాను శాలిగౌరారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముఠాలోని ముగ్గురు అరెస్టు చేసి వారి నుంచి 4.460 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండలోని డీఎస్పీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శివరాంరెడ్డి కేసు వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం బాలికెట్టిగూడేనికి చెందిన మిడతపల్లి రాజేష్‌ వృత్తిరీత్యా గీత కార్మికుడు. కల్లుగీసేందుకు ఒరిస్సా రాష్ట్రంలోని పుల్‌బానికి వలస వెళ్లి అక్కడ పనిచేసిన సమయంలో అతనికి గంజాయి సేవించే వారితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో రాజేష్‌ కూడా గంజాయికి అలవాటు పడ్డాడు. తర్వాత ఆరోగ్యం సహకరించక పోవడంతో హైదరాబాద్‌కు వచ్చి స్విగ్గి ఇన్‌స్టామార్ట్‌లో పనిచేయగా వచ్చిన డబ్బులు అతని జల్సాలకు సరిపోకపోవడంతో సులువుగా డబ్బులు సంపాందించాలన్నా ఉద్దేశ్యంతో ఒడిషాలో అతనికి తెలిసిన గంజాయి విక్రయించే ప్రదేశాలకు వెళ్లి అక్కడ నుంచి తక్కువ ధరలో గంజాయి కొనుగోలు చేసి ఇక్కడ ఎక్కువ మొత్తంలో విక్రయించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఏడాది క్రితం మొదటి సారి ఒడిషాలోని ఆటవీ ప్రాంతంలో 1.5 కిలోల గంజాయి రూ.3వేలకు కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకొచ్చి అక్కడ అవసరమున్న గుర్తుతెలియని వ్యక్తులకు ఎక్కువ డబ్బులకు విక్రయించాడు. ఇలా మూడు సార్లు తీసుకొచ్చి ఎక్కువ మొత్తంలో అమ్మి సొమ్ము చేసుకున్నాడు. ఇదే క్రమంలో అతని స్నేహితుడైన మోత్కురు గ్రామానికి మాడు రాజు, వంగమర్తి గ్రామానికి చెందిన గడ్డిపర్తి ఆకాష్‌, బాసాని ప్రశాంత్‌లకు కూడా గంజాయి అలవాటు ఉండడంతో రాజేష్‌ నుంచి వారు కూడా గంజాయి కొనుగోలు చేసి తాగేవారు. అయితే ఇదే క్రమంలో ఆ నలుగురు కలిసి శాలిగౌరారంతో పాటు నల్లగొండ చుట్టుప్రక్కల గ్రామాల వారికి కూడా గంజాయి విక్రయించి ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. గంజాయి కొనుగోలు చేసేందుకు రాజేష్‌ తన వద్ద పెట్టుబడి డబ్బులు లేకపోవడంతో స్నేహితులు ముగ్గురు పెట్టుబడికి సహాయం చేశారు. దీంతో రాజేష్‌ ఓరిస్సాలోని బరంపూర్‌ అడవులకు వెళ్లి ఆరు కిలోల గంజాయి కొనుగోలు చేశాడు. నలుగురు కలిసి శాలిగౌరారం మార్కెట్‌ యార్డు వద్ద కొనుగోలు చేసిన గంజాయి సమానంగా పంచుకొని బ్యాగుల్లో పెట్టుకొని వెళ్తుండగా స్థానిక ఎస్‌ఐ ఆధ్వర్యంలోని పోలీసులు దాడి పట్టుకున్నారు. బాసాని ప్రశాంత్‌ పారిపోగా మిగితా ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి 4.460కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన పోలీసులను డీఎస్పీ అభినందించారు.

చైన్‌ స్నాచింగ్‌ కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

నల్లగొండ రూరల్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలోని అప్పాజీపేట గ్రామంలో జరిగిన చైన్‌ స్నాచింగ్‌ కేసులో పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రెండు తులాల బంగారం, సెల్‌ఫోన్‌, దొంగతనానికి ఉపయోగించే స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ శివరాంరెడ్డి కేసు వివఋఉ వెల్లడించారు. పట్టణంలోని శ్రీకృష్ణానగర్‌కు చెందిన బాపట్ల వెంకటేశ్వర్లు, బాపట్ల అంజమ్మ వృత్తిరీత్యా కూలి పనిచేసుకుంటూ ఉండేవారు. సులబంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ నెల 19న మధ్యాహ్నం తమ స్కూటీపై అప్పాజీపేట గ్రామానికి చేరుకొని అక్కడ రోడ్డు పక్కన చింత చిగురు తెంపుతున్న పార్వతమ్మ అనే వృద్ధురాలితో మాటలు కల్పి ఆమె మెడలోని రెండు తులాల బంగారం గొలుసును లాకొని స్కూటీపై పారిపోయారు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రూరల్‌ పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లకు ధరాఘాతం

(5వ పేజీ తరువాయి)

ఇంకాస్త సౌకర్యవంతంగా ఇంటిని నిర్మించుకోవచ్చని ఆశపడుతున్నారు. దీంతో బంగారాన్ని బ్యాంకులు, ప్రైవేట్‌ సంస్థల్లో తాకట్టు పెడుతున్నారు. మరికొందరు అధిక వడ్డీతో అప్పు చేస్తున్నారు. దీంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయ్యేనాటికి సొంతింటి కల నెరవేరిందనే సంతోషంతో పాటు అప్పులపాలయ్యే పరిస్థితి ఉంది. ఇందరిమ్మ ఇంటిపై ప్రభుత్వం ఇస్తున్న రూ.5లక్షలకు అదనంగా పలువురు లబ్ధిదారులు సుమారు రూ.4లక్షల నుంచి రూ.6లక్షల వరకు వెచ్చిస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే 90శాతం పైబడి లబ్ధిదారులు పిల్లర్స్‌తోనే ఇంటిని నిర్మించుకుంటున్నారు.

ఇసుక పాలసీ ఇలా..

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుకను ఉచితంగా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా, క్షేత్రస్థాయిలో ఆ హామీ నెరవేరని పరిస్థితి ఉంది. ఉచిత ఇసుక అనగానే ఇంటికి సరిపడా ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని లబ్ధిదారులంతా భావించారు. కానీ, అందుబాటులో ఉన్న వాగులు, నదుల నుంచి ఇసుకను ఉచితంగా తెచ్చుకునేందుకు నిబంధనలు అనుమతిస్తున్నాయి. దీంతో కొన్ని ప్రాంతాల వారికి మాత్రమే ఉచిత ఇసుక లభించే పరిస్థితి ఉంది. 400 ఫీట్ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి తొమ్మిది ట్రాక్టర్లు, 500 ఫీట్ల నిర్మాణానికి 10 ట్రాక్టర్లు, 600 ఫీట్ల నిర్మాణానికి 12 ట్రాక్టర్ల ఇసుక రవాణాకు స్థానిక తహసీల్దార్‌ కార్యాలయాలు అనుమతులు ఇస్తాయి. అలాగే ప్రభుత్వం ఉచితంగా ఇటుకను ఇవ్వనున్నట్టు జరుగుతున్న ప్రచారంపై లబ్ధిదారులు ఆశలు పెట్టుకున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఇలా..

యాదాద్రి జిల్లాలో రెండు దశల్లో కలిపి 9,175 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఇప్పటివరకు 4,493 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వీటిలో 353 ఇండ్లు బేస్‌మెంట్‌ లెవెల్‌, 109 గోడలు, 28 స్లాబ్‌లెవల్స్‌లో, మిగతా 4,003 ఫుట్టింగ్‌, పునాదుల దశల్లో ఉన్నాయి. ఇప్పటివరకు 358 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.6.83కోట్లు అందజేసింది. సూర్యాపేట జిల్లాలో మొదటి దశలో 3,257 ఇళ్లు, రెండో దశలో 2019 ఇళ్లు మంజూరయ్యాయి. నల్లగొండ జిల్లాలో మొత్తం రెండు దశల్లో 17వేల ఇళ్లు మంజూరయ్యాయి.

కుమార్తెకు బర్త్‌డే కేక్‌ తీసుకొస్తుండగా..



సత్తయ్య(ఫైల్‌)

కనగల్‌, జూన్‌ 26:(ఆంధ్రజ్యోతి): తన కుమార్తె పుట్టిన రోజును సంతోషంగా జరుపుకోవాలని కేక్‌ కొనుగోలు చేసి ఇంటికి తిరిగొస్తున్న తండ్రి రోడ్డు ప్రమాదంలో మృత్యువాతపడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కనగల్‌ మండలం బచ్చన్నగూడెం గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. ఎస్‌ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పల్లెగోని సత్తయ్య(43) తనకున్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సత్తయ్యకు భార్య అలివేలు, ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. బుధవారం మూడో కుమార్తె యమున పుట్టిన రోజు కావడంతో కుటుంబంతా సంతోషంగా ఉన్నారు. సాయంత్రం వేడుకలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కేక్‌ తీసుకొచ్చేందుకు సూర్యాపేటలో పరీక్ష రాసి వస్తున్న తన రెండో కూతురు కావ్యను తీసుకురావడానికి సత్తయ్య బైక్‌ తీసుకుని ఇంటినుంచి బయల్దేరి కనగల్‌ ఎక్స్‌రోడ్డుకు చేరుకున్నాడు. కనగల్‌లో కేక్‌ కొనుగోలు చేసి పరీక్ష రాసి వచ్చిన కుమార్తెను బస్టాండ్‌ వద్ద బైక్‌పై ఎక్కించుకుని ఇంటి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో బోయినపల్లి గ్రామపంచాయతీ కుమ్మరిగూడెం స్టేజీ వద్ద కనగల్‌-చండూర్‌ ప్రధాన రహదారిపై సత్తయ్య బైక్‌ను చండూరు మండలం కస్తాల గ్రామానికి చెందిన వంగూరి బిక్షం అతివేగంగా ట్రాక్టర్‌ను నడుపుకుంటూ వచ్చి ఢీకొన్నాడు. సత్తయ్య బైక్‌ కిందపడిపోగా అతని మీదుగా ట్రాక్టర్‌ చక్రం వెళ్లింది. బైక్‌ వెనుక కూర్చుని ఉన్న కావ్య రోడ్డు మీద పడిపోగా ఆమె కూడా తీవ్రంగా గాయపడింది. స్థానికులు గమనించి క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే సత్తయ్య మృతిచెందాడని వైద్యులు తెలిపారు. గాయపడిన కావ్యకు చికిత్స పొందుతోంది. వంగూరి బిక్షం చండూరు మండలం తాస్కానిగూడెం నుంచి ట్రాక్టర్‌లో పెంటలోడు తీసుకుని అదే మండలం కస్తాల గ్రామానికి చేరుకోవల్సి ఉండగా అతను దారి తప్పి కనగల్‌ వైపు వస్తూ ఈ ప్రమాదానికి కారకుడయ్యాడని ఎస్‌ఐ వివరించారు.

గ్రామంలో విషాదఛాయలు

మరి కొద్ది నిమిషాల్లో ఇంటికి చేరుకుని కూతురు పుట్టిన రోజు వేడుకలను కుటుంబంతో కలిసి జరుపుకోవాల్సి ఉండగా ప్రమాదానికి గురై సత్తయ్య మృతిచెందడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. భార్య అలివేలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

బస్సు ఢీ కొని హోటల్‌ కార్మికుడు మృతి

భువనగిరి టౌన్‌: రోడ్డు దాటుతున్న హోటల్‌ కార్మికుడు బస్సు ఢీకొని మృతిచెందాడు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం జరిగింది. పట్టణ ఎస్‌ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక అర్బన్‌ కాలనీకి చెందిన ఎండీ. జహంగీర్‌(52) పట్టణ శివారు నల్లగొండ రోడ్డులోని ఓ దాబా హోటల్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు దాటుతుండగా నల్లగొండ నుంచి భువనగిరి వైపు వస్తున్న నార్కట్‌పల్లి డిపో బస్సు ఢీ కొట్టింది. దీంతో అతడిని జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. జహంగీర్‌కు భార్య, పిల్లలు ఉన్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని

పెద్దఅడిశర్లపల్లి: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం ఘనపురం ఎక్స్‌రోడ్డు శివారులో గురువారం రాత్రి చోటుచేసుకుంది. గుడిపల్లి ఎస్‌ఐ నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం అక్కంపల్లి గ్రామానికి చెందిన మద్దిమడుగు జ్యోతయ్య(62) గురువారం రాత్రి గ్రామానికి నడుచుకుంటూ వెళ్తుతుండగా ఘనపురం స్టేజీ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో జ్యోతయ్య తలకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతిచెందాడు.

రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పల్లె రవికుమార్‌గౌడ్‌

గట్టుప్పల్‌, జూన్‌ 26 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్‌ మాజీ చైర్మన్‌ పల్లె రవికుమార్‌గౌడ్‌ డిమాండ్‌ చేశారు. నల్లగొండ జిల్లా గట్టుప్పల్‌ మండలంలోని తేరట్‌పల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కామారెడ్డిలో డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీకి అనుగుణంగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడమంటే ముమ్మాటికి కాంగ్రెస్‌ పార్టీ బీసీలకు ద్రోహం చేయడమేనని విమర్శించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లకు సంబంధించి అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం పొంది మూడునెలలు అవుతున్నా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించడానికి చేసిన ప్రయత్నం శూన్యమని అన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్‌ నాయుడు మహ్మద్‌ యూసుఫ్‌, గొరిగె సత్తయ్య, మండల కృష్ణ, చెరుకుపల్లి వెంకటయ్య, పగిళ్ల సైదులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలి

మిర్యాలగూడ టౌన్‌, జూన్‌ 26(ఆంధ్రజ్యోతి): నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని వాసవీక్లబ్‌ సీనియర్‌ సభ్యులు, నేత్రనిధి ప్రతినిధి మిట్టపల్లి విజయభాస్కర్‌ కోరారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన చుండూరు పూర్ణచందర్‌రావు ఇటీవల మృతిచెందగా, కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. గురువారం వారిని అభినందించి సర్టిఫికేట్‌ అందజేశారు. నేత్రదానం మహాదానమని, ఒకరి నేత్రదానంతో ఇద్దరికి చూపునివ్వొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్‌ సభ్యులు సామా శ్రీనివాస్‌, పాంపాటి లింగయ్య పాల్గొన్నారు.

విశ్రాంతి తీసుకున్నా వెంటాడిన ప్రమాదం

● రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన ఎస్‌ఐ, కానిస్టేబుల్‌ మృతి ● నిందితులను పట్టుకునేందుకు హైదరాబాద్‌కు వెళ్తుండగా లారీని ఢీకొన్న కారు



క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న అమలాపురం అడిషనల్‌ ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్‌

కోదాడటౌన్‌, జూన్‌ 26(ఆంధ్రజ్యోతి): విజయవాడ- హైదరాబాద్‌ 65వ నెంబరు జాతీయ రహదారిపై సూర్యాపేట జిల్లా కోదాడ శివారులో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రానికి చెందిన సబ్‌ ఇన్‌స్పెక్టర్‌తో పాటు కానిస్టేబుల్‌ అక్కడికక్కడే మృతిచెందారు. మరో కానిస్టేబుల్‌, డ్రైవర్‌ తీవ్రంగా గాయపడ్డారు. చాలా దూరం నుంచి కారులో ప్రయాణం చేసి వారు మార్గమధ్యలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నా లారీ మృత్యువు రూపంలో కబళించింది. గత సంవత్సరం ఏప్రిల్‌ 25వ తేదీన శ్రీరంగాపురం వద్ద తెల్లవారుజామున ఆగిన ఉన్న లారీని కారు ఢీకొట్టిన సంఘటనలో ఆరుగురు మృతిచెందిన కూత వేటు దూరంలోనే గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్‌ఐ, కానిస్టేబుల్‌ మృత్యువాతపడడంతో కోదాడవాసులు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఏపీలోని అంబేద్కర్‌ కోనసీమ జిల్లాలోని ఆలమూరు పోలీస్‌స్టేషన్‌ ఎస్‌ఐ ముద్దాల అశోక్‌(45) విధి నిర్వహణలో భాగంగా గంజాయి నిందితులను పట్టుకునేందుకు కానిస్టేబుల్‌ బ్లెస్సన్‌ జీవన్‌(30), సుబ్రమ్మణ్యంస్వామితో కలిసి టీంగా, ప్రైవేట్‌ డ్రైవర్‌ రమేష్‌తో కలిసి కారులో వాహనంలో బుధవారం రాత్రి ఆలమూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరారు. గురువారం తెల్లవారుజామున డ్రైవర్‌ రమేష్‌ నిద్రవస్తుందని చెప్పడంతో వాహనాన్ని రహదారి పక్కన నిలిపి కాఫీ తాగి, కారులోనే గంట పాటు నిద్రించారు. తిరిగి వెళ్తున్న సమయంలో కోదాడ సమీపంలోని దుర్గపురం వద్ద గం 4.15నిమిషాలకు సమయంలో, ముందు వెళ్తున్న లారీ ఎడమ నుంచి కుడికి రావడంతో, పోలీసులు వెళ్తున్న కారు లారీని ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారుకు ఎడమ పక్కన ముందు సీటులో ఉన్న ఎస్‌ఐ అశోక్‌, వెనుక సీటులో ఉన్న కానిస్టేబుల్‌ బ్లెస్సన్‌ జీవన్‌ అక్కడిక్కడే మృతిచెందారు. మరో కానిస్టేబుల్‌ సుబ్రహ్మణ్యస్వామి, డ్రైవర్‌ రమేష్‌ గాయపడ్డారు. విషయం తెలుసుకున్న కోదాడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కారులో ఇరుకున్న వారిని అతి కష్టంమీద బయటకు తీశారు. గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్‌ఐ, కానిస్టేబుల్‌ మృతదేహాలను కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఎస్‌ఐ అశోక్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కానిస్టేబుల్‌ బ్లెస్సన్‌ జీవన్‌కు వివాహం కాలేదు.

సీఐగా పదోన్నతి పొందకుండానే..

అశోక్‌ 2009లో ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టారు. ఆయన బ్యాచ్‌లో అందరికీ సీఐగా పదోన్నతి వచ్చిందని, అశోక్‌కూడా పదోన్నతి లిస్టులో ఉన్నారని పదోన్నతి పొందకుండానే మృత్యువాతపడ్డారని బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరయ్యారు. అమలాపురం అడిషనల్‌ ఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్‌ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో ఎస్‌ఐ, కానిస్టేబుల్‌ మృతదేహాలపై పూలమాలలువేసి నివాళులర్పించారు. మృతదేహాలను స్వగ్రామాలకు తీసుకెళ్లారు. కానిస్టేబుల్‌ సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివశంకర్‌ తెలిపారు.



ఊహించలేదు : కానిస్టేబుల్‌ సుబ్రహ్మణ్యస్వామి

నెల క్రితం ఎస్‌ఐ సారు, కానిస్టేబుల్‌ జీవన్‌, నేను షిర్డీ వెళ్లాం. నిందితులు దొరికితే తిరిగి షిర్డీ వస్తామని మొక్కుకున్నాం. ఇంతలోనే ఈ ప్రమాదం జరుగుతుందని ఊహించలేదు. ప్రమాదంలో సారు, తోటి మిత్రుడు జీవన్‌ మృతిచెందడం బాధవేస్తోంది. తోటి వారితో ఎస్‌ఐ సారు ఎంతో కలివిడిగా ఉండేవారు. వారు లేరనేది జీర్ణించుకోలేకపోతున్నాను.



క్షణాల్లో జరిగిపోయింది : డ్రైవర్‌ రమేష్‌

లారీ డ్రైవర్‌ కుడివైపునకు వస్తాడని అనుకోలేదు. క్షణాల్లో ప్రమాదం జరిగింది. ఏమి జరుగుతుందో అర్థం కాలేదు. దిమ్మరపోయినట్లు ఉంది. ప్రమాదంలో ఎస్‌ఐ, కానిస్టేబుల్‌ సార్లు మృతిచెందడం బాధవేస్తోంది.

మూసీపై చెక్‌డ్యామ్‌కు అనుమతి

● సూర్యాపేట జిల్లా బెత్తెతండా వద్ద రూ.10.23 కోట్లతో నిర్మాణం

హైదరాబాద్‌, జూన్‌ 26 (ఆంధ్రజ్యోతి): మూసీ నదిపై రూ.10.23 కోట్లతో చెక్‌ డ్యామ్‌ నిర్మాణానికి నీటిపారుదల శాఖ పరిపాలనపరమైన అనుమతినిచ్చింది. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం బెత్తెతండా వద్ద మూసీ నదిపై దీన్ని కట్టనున్నారు. రూ.10.50 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా... ప్రభుత్వం దీన్ని పరిశీలించి, రూ.10.23 కోట్లకు కుదించి అనుమతినిచ్చింది.

తగిన జాగ్రత్తలు తీసుకుంటూ దీని నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌ బొజ్జా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆదివాసీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

● డోర్నకల్ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్



సర్టిఫికెట్ల ప్రదానంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యేలు పద్మావతి, బీఎల్ఆర్

సూర్యాపేటటౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఆదివాసీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని డోర్నకల్ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి హాస్టల్‌లో తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం ఉమ్మడి నల్లగొండ జిల్లా శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ భిన్నత్వంలో ఏకత్వాన్ని సృష్టిస్తే బీజేపీ ఏకత్వంలో భిన్నత్వాన్ని సృష్టిస్తుందని ఆరోపించారు. ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఆలోచన విధానాన్ని గ్రామాల్లోకి తీసుకుపోయే బాధ్యత అందరిపై ఉందన్నారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్‌పద్మావతిరెడ్డి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను బీజేపీ ప్రభుత్వం అంబానీ, ఆదానీకి కట్టబెడుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు విద్యా, వైద్య, ఉపాధి, ఉద్యోగాలు ఇవ్వకుండా గొర్లు, బర్రెలు ఇచ్చారన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గిరిజనులను విస్మరించిన కేసీఆర్ నేడు అధికారంలో కోల్పోయి ఫాంహౌస్ కూర్చున్నాడన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేవరకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ దేశస్వాతంత్ర ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమాల్లో ఆదివాసీ, గిరిజనుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇటీవల రూ. 200కోట్ల ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో గిరిజనులు జనరల్ స్థానాల్లో 35 మంది ఎమ్మెల్యేలను గెలిపించారన్నారు. ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ ఎక్కడయితే గిరిజనులు గౌరవించబడుతారో అక్కడ రాజ్యం, నాయకులు సంతోషంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ బునియాది శిక్షణ శిబిరం జాతీయ కో ఆర్డినేటర్ రాహుల్‌బాల్, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోట్యానాయక్, అంజద్‌అలీ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, లింగంనాయక్, రాణాప్రతాప్, కృష్ణ, శ్రీను, మల్లికార్జున్, మోహన్, నాగునాయక్ పాల్గొన్నారు.

కృష్ణా జలాలను చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు మళ్లించాలి

● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): శివన్నగూడెం రిజర్వాయర్ నుంచి చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాలకు కృష్ణా జలాలను మళ్లించేందుకు డీపీఆర్ (డిటైల్ ప్రాజెక్ట్ రిపోర్టు)ను సిద్ధం చేయాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తన క్యాంప్ కార్యాలయంలో గురువారం సాగునీటి ప్రాజెక్ట్‌లపై నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల్లోని బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు కృష్ణా జలాలలను మళ్లించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు రాములు, మనోహర్ పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణాలపై కఠినంగా వ్యవహరించాలి

గ్రామాల్లో బెల్ట్ దుకాణాలను నిర్వహించే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పోలీసులను ఆదేశించారు. క్యాంపు కార్యాలయంలో గురువారం బెల్ట్ దుకాణాలకు సంబంధించి పోలీసులతో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రజల అభీష్టం మేరకు గ్రామాల్లో చాలావరకు బెల్ట్ దుకాణాలను మూసివేశారని, దీంతో గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొందన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో పోలీసుల కండ్లు గప్పి గ్రామాల్లో అక్కడక్కడ బెల్ట్‌దుకాణాలు నిర్వహిస్తున్నట్లు తనకు సమాచారం వచ్చిందన్నారు. గ్రామాల్లో బెల్ట్ దుకాణాలను నిర్వహిస్తున్న వ్యక్తుల జాబితాను సిద్ధంచేయాల న్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులకు డాక్టరేట్



లక్ష్మణ్‌కు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న ప్రొఫెసర్

నిడమనూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పోలే లక్ష్మణ్‌కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదా నం చేసింది. రాజనీతి శాస్త్ర విభాగంలో 'డిటర్మినెంట్స్ ఆఫ్ స్కూల్ చాయిసెస్ అమాంగ్ ది రూరల్ పూర్' అనే అంశంపై ప్రొఫెసర్ జి.లక్ష్మి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. లక్ష్మణ్ ప్రస్తుతం నాంపల్లి మండలం నర్సింహులగూడెంలో విధులు నిర్వర్తిస్తున్నాడు.

● హాలియా : మండలంలోని హజారిగూడెం గ్రామానికి చెందిన మేకల వెంకట్‌రెడ్డికి ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్ పొందారు. ప్రొఫెసర్ బ్రహ్మానందం పర్యవేక్షణలో 'తెలంగాణ పట్టణాలలోని పేదిరక నిర్మూలన కార్యక్రమాలు' అనే అంశంపై పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. ప్రస్తుతం మండలంలోని చల్మారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు

అమ్మనబోలులో ఇసుక రీచ్

● మూసీవాగును రీచ్‌గా గుర్తింపు
● ఆన్‌లైన్‌లో అధికారికంగా నమోదు
● ప్రారంభమైన ఇసుక అమ్మకాలు
● ఇసుక అక్రమ రవాణాకు చెక్
● ట్రాక్టర్‌కు రూ.300ల చొప్పున అమ్మనబోలు జీపీకి జమ



ఇసుక రీచ్ కోసం పరిశీలన చేస్తున్న అధికారుల బృందం (ఫైల్ ఫొటో)

నార్కట్‌పల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు-పొడిచేడు గ్రామాల మధ్యలో ఉన్న మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించే ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. అమ్మనబోలు శివారులో ఉన్న మూసీ వాగును ఇసుకు రీచ్‌గా ప్రభుత్వం అధికారికంగా గుర్తించింది. అమ్మనబోలు ఇసుక రీచ్‌ను మైనింగ్ శాఖ ఆన్‌లైన్‌లో చేర్చి ఇసుక అమ్మకాలను కూడా ప్రారంభించింది. మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించిన నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణాకు ఇక చెక్ పడినట్లేనని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వానికి, గ్రామ పంచాయతీకి కూడా ఆదాయం కూడా సమకూరనుంది.

ఇసుక రీచ్ కోసం కలెక్టర్‌కు వినతి

అమ్మనబోలు శివారులో ఉన్న మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించాలని బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అయితే అదే గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు డిసెంబర్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించాలని కోరుతూ చేసిన విజ్ఞాపనపై అప్పటి కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఇసుక రీచ్‌గా గుర్తించేందుకు గల అవకాశాలు, అనువైన పరిస్థితులపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు 30 డిసెంబరు 2024న సంబంధిత అధికారుల బృందం రీచ్ ప్రాంతాన్ని సందర్శించింది.

రీచ్‌గా గుర్తించారిలా...

ఇసుక రీచ్‌గా గుర్తించాలంటే దానికి కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి.

70వేల క్యూబిక్ మీటర్ల ఇసుక లభ్యత

అమ్మనబోలు మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించాలని కోరుతూ గతంలో గ్రామస్థులు ప్రజావాణిలో కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. గ్రామస్థుల వినతి మేరకు కలెక్టర్ ఆదేశాలతో అన్ని శాఖల అధికారులం కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేశాం. బ్రిడ్జీకి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఇసుక తోడే ప్రదేశాన్ని గుర్తించాం. ప్రస్తుత నిల్వలను బట్టి సుమారు 70వేల క్యూబిక్ మీటర్ల మేర ఇసుక నిల్వలు ఉన్నట్లు అంచనా వేశాం. మా డిపార్ట్‌మెంట్ నుంచి ఎస్ఆర్‌వో రీచ్ వద్ద విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నాం.

● జాకబ్, మైనింగ్ ఏడీ, నల్లగొండ

ప్రతిపాదిత వాగు ప్రదేశాన్ని భూగర్భ జలవనులు, ఇరిగేషన్, మైనింగ్, గ్రామీణ నీటి సరఫరా, రెవెన్యూ విభాగం అధికారులు ముందుగా జాయింట్ సర్వే చేయాల్సి ఉంటుంది. వాగులో ఇసుక లభ్యతను నేరుగా గుర్తించాలి. రీచ్‌గా గుర్తించే వాగులో 5 హెక్టార్ల లోపు మాత్రమే తవ్వాల్సి ఉంటుంది. ఉదాహరణకు వాగులో సుమారు 8 మీటర్ల లోతు ఇసుక లభ్యత ఉంటే కేవలం 5 మీటర్ల వరకు మాత్రమే తవ్వాల్సి ఉంటుంది. వాగు భూతలం నుంచి ఎప్పటికీ కనీసం 3మీటర్లకు తగ్గకుండా ఇసుక ఉండాలి. వాగులో వాటర్ ఫిల్టర్ బెడ్‌లు ఉండకూడదు. రీచ్‌గా గుర్తించిన తర్వాత ఇసుక రవాణాకు చెల్లించే రుసుములో కొంత మొత్తం సంబంధిత గ్రామ పంచాయతీకి జమ చేయనున్నందున సర్వే అధికారులు ఖచ్చితంగా అదే గ్రామ పంచాయతీ రెవెన్యూ శివారు పరిధికి హద్దులు సూచించాలి. పెద్ద నదులైతే పర్యావరణ అనుమతి తీసుకోవాల్సి ఉండగా రిజర్వాయర్లు అయితే పూడికతీత కింద రీచ్‌లుగా గుర్తించే వీలుంది. ఈ ప్రామాణికాలన్నింటినీ పరిశీలించి నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు సమర్పించడంతో ఎట్టకేలకు రీచ్‌గా గుర్తించారు.

జీపీకి సమకూరనున్న ఆదాయం

అమ్మనబోలు మూసీ వాగు ఇసుక రీచ్‌గా గుర్తించడంతో ప్రభుత్వంతో పాటు అమ్మనబోలు గ్రామ పంచాయతీకి కూడా ఆదాయం సమకూరనుంది. ఇసుక తరలింపు కోసం కట్టే రాయల్టీ నుంచి ట్రాక్టర్‌కు రూ.300ల చొప్పున గ్రామ పంచాయతీ ట్రెజరరీ ఖాతాలో జమ కానుంది. మైనింగ్ అధికారుల లెక్కల ప్రకారం ఒక హెక్టార్‌లో సుమారు 75 వేల నుంచి లక్ష మెట్రిక్ టన్నుల ఇసుకను సేకరించుకోవచ్చు. ఒక ట్రాక్టర్‌లో సుమారు 3 టన్నుల మేర ఇసుకను రవాణా చేసేందుకు సుమారు 25 వేల ట్రిప్పులవుతుంది. దీంతో ట్రాక్టర్‌కు రూ.300ల చొప్పున అమ్మనబోలు గ్రామ పంచాయతీకి సాలీనా సుమారు రూ.75లక్షల మేర అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

అక్రమ రవాణాకు చెక్

మూసీ వాగును ఇసుక రీచ్‌గా గుర్తించడంతో ఇసుక అక్రమ రవాణాకు దాదాపు చెక్ పడనుంది. ఇంతకాలం అమ్మనబోలు మూసీ వాగు ప్రభుత్వ ఇసుక రీచ్ జాబితాలో లేకపోవడంతో ఇసుక మాఫియా ఇష్టానుసారంగా ఇసుకను దాచేసి... దోచేసింది. రీచ్‌గా గుర్తించిన అనంతరం మైనింగ్ శాఖ సదరు వాగును ఆన్‌లైన్‌లో పెట్టింది. దీనికి తోడు సాండ్ రీచ్ ఆఫీసర్ (ఎస్ఆర్‌వో)ను కూడా రీచ్ వద్ద విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంది. రీచ్‌గా గుర్తించిన తర్వాత కూడా ఒకవేళ ఎవరైనా కన్నుగప్పి ఇసుకను అక్రమంగా తరలించాలని ప్రయత్నిస్తే కేసు నమోదు చేయనున్నారు.



అమ్మనబోలు మూసీ వాగు నుంచి ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మాఫియా (ఫైల్ ఫొటో)

యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దు

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
● నల్లగొండలో మాదక ద్రవ్యాల నిర్మూలన ర్యాలీ



మాదక ద్రవ్యాలకు వ్యతిరేక ర్యాలీలో పాల్గొన్న మంత్రి వెంకట్‌రెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ టౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు బాగుండాలంటే మాదకద్రవ్యాల జోలికి వెళ్లవద్దని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ యంత్రాంగం, సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవంలో భాగంగా నిర్వహించిన ర్యాలీని ఆయన ఎ న్‌జీ కళాశాల వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్లాక్‌టవర్‌లో నిర్వహించిన సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడారు. కరోనా తర్వాత డ్రగ్స్ వాడకం పెరిగిందని, విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలుగా మారుతున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ ఉండవద్దనే విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ కట్టిస్తున్నామని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో రూ.24కోట్లతో స్కిల్ సెంటర్ కట్టిస్తున్నామన్నారు. త్వరలో నే ముఖ్యమంత్రి ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థులు, యువత సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, అవసరమైతేనే వాడాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని సూచించారు. చదివి పోటీ పరీక్షలు రాస్తూ ఉద్యోగాలు పొందాలన్నారు. ప్రకాశంబజార్‌లో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల నిర్మిస్తున్నామని, డిజిటల్ తరగతులతో పాటు, అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా చురుకుగా ఉండాలని, హైదరాబాద్‌లో డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడికక్కడే కట్టడి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ఎస్పీ శరత్‌చంద్రపవార్ మాట్లాడుతూ మిషన్ పరివర్తన కింద వారం రోజుల పాటు మా దక ద్రవ్యాల వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రగ్స్ గురించి ఏదైనా సమాచారం అందితే డయల్ 100కు ఫోన్ చేయాలని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లా చేద్దామని పిలుపునిచ్చారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని, డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరమని, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడవద్దని కోరారు. ఈ సందర్భంగా మంత్రి, ఎస్పీలు కార్యక్రమంలో పాల్గొన్న వారితో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆదనపు ఎస్పీ రమేష్, డీఈవో భిక్షపతి జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

భవిత కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దాలి

జిల్లా కేంద్రంలో ప్రతీక్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆధునికీకరించిన భవిత కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భవిత కేంద్రాన్ని కలెక్టర్‌తో ఆయన కలిసి ప్రారంభించారు. భవిత కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆట వస్తువులు, ప్రత్యేక పరికరాలు, సౌకర్యాలను పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులతో మంత్రి మాట్లాడుతూ ఇంకా ఏవైనా సౌకర్యాలు అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారాఅందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భవిత కేంద్రంలో సౌకర్యాలు లోటు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పిల్లలకు చాక్లెట్లను పంపిణీ చేశారు.

అన్ని వర్గాల సంక్షేమానికి పభుత్వం కృషి

నల్లగొండరూరల్: సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామంలో గురువారం కోటి రూపాయల సీఆర్ఆర్ నిధులతో నిర్మించనున్న బీటీ రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. తమ ప్రభుత్వం చెప్పిందే కాకుండా చెప్పని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, డీఈ రమేష్, ఎంఈవో అరుంధతి, మునిసిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీలు లక్ష్మయ్య, గుమ్మల మోహన్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ గిరిధర్, డీఈ రమేష్, అప్పాజీపేట మాజీ సర్పంచ్ గంగుల సైదులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సాగునీటి కోసం రిజర్వాయర్‌ను నింపాలి

నార్కట్‌పల్లి: వానాకాలం సీజన్‌లో రైతుల సాగునీటి అవసరాలను కొంత మేరకైనా తీర్చేందుకు బీ.వెల్లెంల ఉదయసముద్రం రిజర్వాయర్‌ను నీటితో నింపాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్‌ను నింపడం ద్వారా భూగర్భజలాలు వృద్ధి చెంది బోరు బావులకు సాగునీరు చేరి రైతులు తమ పంట పొలాలకు నీటిని అందజేస్తారన్నారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని తన స్వగ్రామం బీ.వెల్లెంల వద్ద ఉదయసముద్రం ఎత్తిపోతల రిజర్వాయర్‌ను అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ప్రాజెక్టు ఈఈ గంగం శ్రీనివాసరెడ్డిలతో కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. రెండు మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లోకి నీటి విడుదలవుతున్న తీరును మంత్రి పరిశీలించారు. బుధవారం కేవలం ఒక మోటారునే నడిపించామని గురువారం నుంచి రెండు మోటార్లను రన్ చేస్తూ రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేస్తున్నామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. కుడి, ఎడమ ప్రధాన కాల్వల భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై మంత్రి అడిగి తెలుసుకున్నారు. కాల్వల తవ్వకం కోసం 1800 ఎకరాల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జేసీని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఈలు విఠలేశ్వర్, మారం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, చిరుమర్తి ధర్మయ్య, బొడిగె స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి మంత్రికి కీలక బాధ్యతలు

(5వ పేజీ తరువాయి)

సాధించాలనే లక్ష్యంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు ఇటీవల జరిగిన సమావేశంలో నిర్ణయించారు. ఈమేరకు ఉమ్మడి జిల్లాలో ఆ ఫలితాల కోసం అవసరమైన వ్యూహాన్ని జిల్లా మంత్రులు, ఇన్‌చార్జి మంత్రి రూపొందించి అమలు చేయాల్సి ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో పార్టీలో నెలకొన్న వర్గవిభేదాలను రూపుమాపి పార్టీని ఏకతాటిపైకి తీసుకురావాల్సి ఉంది. అదేవిధంగా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంది. మండల, బ్లాక్ కమిటీలతో పాటు, పట్టణ, జిల్లా పార్టీ కమిటీల నియామకాలు తక్షణం పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్రంలోనే అతిపెద్దదైన నల్లగొండ డీసీసీ అధ్యక్ష పదవితో పాటు, సూర్యాపేట, భువనగిరి డీసీసీ అధ్యక్ష పదవులపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అదేవిధంగా మరోవైపున నామినేటెడ్ పదవుల నియామకాలకు ఆశావహుల జాబితాను షార్ట్ లిస్ట్ చేసి ఇవ్వాలని సీఎం సూచించడంతో ఈ మేరకు ఆశావహుల్లో కదలిక మొదలైంది.

కీలకమైన యాదగిరిగుట్ట దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్, బోర్డు సభ్యుల పదవులతో పాటు, రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు, జిల్లా స్థాయిల్లో ఉండే గ్రంథాలయసంస్థ చైర్మన్లు, మహిళా ఆర్గనైజర్ పదవులు, దేవాలయాల కమిటీల చైర్మన్, పదవులు, అర్బన్‌డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పదవులు, మార్కెట్ కమిటీ చైర్మన్ల వంటి పదవులను ఆశించే నాయకులంతా మంత్రులు, ఎమ్మెల్యేలపై ఒత్తిడి తెస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం పనిచేసిన చాలా మంది ద్వితీయ, క్షేత్రస్థాయి నాయకులకు ఇప్పటివరకు పదవులు దక్కకపోవడంతో వారంతా నామినేటెడ్ పదవుల కోసం, రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీచేసి గెలవడం ద్వారా సత్తాచాటాలని తహతహలాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ నియామకాలు త్వరగా చేపట్టేలా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రులు చర్యలు తీసుకోవాలని క్యాడర్ కోరుతోంది.

పద్మశాలీ సంఘం నాయకుడు లక్ష్మీనారాయణ మృతి



దేవరకొండ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణానికి చెందిన పద్మశాలీ సంఘం నాయకుడు ఏలే లక్ష్మీనారాయణ(93) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. 1978-79లో శ్రీశైలంలో మొదటిగా పద్మశాలీ సంఘ నిత్య అన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసి పద్మశాలీ లందరికీ వసతులు కల్పిస్తున్నారు. అలాగే భద్రాచలం, కాశీ, తిరుపతి పుణ్య క్షేత్రాల్లో పద్మశాలీ సంఘం భవనాలు, అన్నదాన సత్రాలు ఏర్పాటులో ఆయన కీలకపాత్ర పోషించారు. శ్రీశైలం, భద్రాచలం పద్మశాలీ సంఘాల అన్నదాన సత్రాల కార్యనిర్వాహణ అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పనిచేశారు. కాగా లక్ష్మీనారాయణ మృతికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ లక్ష్మీనారాయణ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీనారాయణ మృతికి సంఘం నేతలు పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు సం తాపం ప్రకటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామ ప్రజలు, మిత్రులు డాక్టరేట్ రావడం పట్ల అభినందనలు తెలిపారు.

నేటి నుంచి మొహర్రం

భువనగిరిటౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఇస్లామిక్ క్యాలెండర్ నేటి నుంచి ప్రారంభం కానున్నది. క్యాలెండర్‌లో మొదటి మాసాన్ని మొహర్రంగా పరిగణిస్తారు. మహమ్మద్ ప్రవక్త మనుమడు ఇమామ్ హుస్సేన్ కర్బాలయుద్ధంలో మొహర్రం 10వ రోజున హత్య చేయబడటంతో పాటు ఆయన కుటుంబసభ్యులు కూడా ధర్మ పరిరక్షణకు అదేరోజు ప్రాణత్యాగం చేస్తారు. దీంతో షియా ముస్లింలు ఆరోజును అసురాగా పేర్కొంటూ అత్యంత శోక దినంగా పాటిస్తారు. వీరి స్మరణగా మొహర్రం మొదటి రోజున వీరని పీర్లా రూపంలో ప్రతిష్ఠించి అసుర రోజున నిమజ్జనం చేస్తారు. కానీ 40 రోజుల పాటు సంతాప దినాలుగా పాటిస్తారు. అయితే నిజాం తదితర మొగలాయిల పాలన కారణంగా మొహర్రం తెలంగాణ సంప్రదాయాలలో ఒకటిగా ఇమిడిపోయింది పది రోజుల పాటు మొహర్రంను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం పరిపాటిగా మారింది. కుల మతాలకతీతంగా నిర్వహించే మొహర్రంలో ముస్లింల కంటే హిందువులే ఎక్కువగా పాల్గొంటారు. ప్రతీ పట్టణం, గ్రామంలో నిర్వహిస్తుండటం ఆనవాయితీగా మా రింది. దీంతో జిల్లాలో జూన్ 27వ తేదీ నుంచి జూలై 6వ తేదీ వరకు పీర్ల పండుగ సందడి నెలకొననుంది. పది రోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

జిల్లా అంతటా పీర్ల సందడి

జిల్లాలో నేటి నుంచి పీర్ల పండుగ సందడి ప్రారంభం కానుంది. జిల్లా కేంద్రం భువనగిరి పట్టణంలోని 22 అషూర్ ఖానాలు, అంతే సంఖ్యలో షియా సంఘం ఆధ్వర్యంలో గృహాలలో పీర్లను శుక్రవారం ప్రతిష్ఠించనున్నారు. అలాగే జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో కూడా పీర్లను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతీరోజు సంస్మరణ గీతాలు ఆలపిస్తారు. అగ్ని గుండాలు, ఊరేగింపులు నిర్వహిస్తారు. పలువురు దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకుంటారు. పదో రోజు జిల్లా షియా ముస్లింల సంఘం ఆధ్వర్యంలో భువనగిరిలో నిర్వహించే మాతం ప్రదర్శన రాష్ట్రంలోనే ప్రసిద్ధి పొందింది. ఈ మేరకు స్థానిక సంస్థలు పీర్ల కొట్టాల వద్ద పారిశుధ్య, వీధి దీపాలు తదితర ఏర్పాట్లు చేస్తున్నారు.

చండూరు మున్సిపల్ కమిషనర్‌గా మల్లేశం



చండూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): చండూరు మున్సిపల్ కమిషనర్‌గా మల్లేశం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి కమిషనర్‌గా ఇక్కడ పనిచేసిన పుష్పలత బదిలీ కావడంతో ఆమె స్థానంలో సెక్రటేరియేట్‌లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లేశం పదోన్నతిపై ఇక్కడి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలన్నారు.

శాలిగౌరారం తహసీల్దార్‌గా జమీరుద్దీన్



శాలిగౌరారం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం తహసీల్దార్‌గా షేక్ జమీరుద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నకిరేకల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న జమీరుద్దీన్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ సంవత్సర కాలంగా తహసీల్దార్‌గా పనిచేసిన పి.యాదగిరి నకిరేకల్‌కు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జమీరుద్దీన్‌ను పలువురు సన్మానించారు.

యథేచ్ఛగా చెరువు మట్టి రవాణా

- 15 ఫీట్లలోతుగా తవ్వకాలు
- సుమారు 15 ట్రాక్టర్లతో తరలింపు
- అనుమతులు లేకుండా తవ్వకాలు
- పట్టించుకోని అధికారులు



చెరువులో అక్రమంగా ఎక్స్‌కవేటర్‌తో తవ్వి మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు



నల్లగొండరూరల్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): రోజురోజుకు భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. వర్షాలు సకాలంలో పడక, నీటి శాతం పడిపోతుంది. మరో పక్క చెరువుల నుంచి సారవంతమైన మట్టిని అక్రమార్కులు యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. అక్రమంగా తవ్వకాలు చేపడుతున్నా అధికారుల పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. నల్లగొండ మండల పరిధిలోని అన్నెపర్తి గ్రామంలో చెరువు నుంచి ఆ గ్రామానికి చెందిన గ్రామస్థులు తవ్వుతున్నారు. సారవంతమైన భూమిని తమ సొంత అవసరాలు తరలిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎక్స్‌కవేటర్ సాయంలో మట్టిని తవ్వి సుమారు 15 ట్రాక్టర్లతో రవాణా చేస్తున్నారు. కొద్ది రోజులుగా మట్టిని తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా సుమారు 15ఫీట్ల లోతు వరకు మట్టిని తవ్విన ట్లు సమాచారం. ఈ విషయంపై వారిని అడుగగా ఒక్కొక్కరు ఒక్కో విధంగా సమాధానం ఇస్తున్నారు. కొందరు అనుమతి తీసుకొని మట్టిని ఇంటి నిర్మాణం కోసం తరలిస్తున్నారమని చెబుతుండగా, మరికొందరు మా ఊరి చెరువు మట్టి మా అవసరాలకు తవ్వితే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా తవ్వడం వల్ల అనేక నష్టాలు ఉన్నాయి. నీళ్ల లేని సమయంలో పశువులు, ఇతర జంతువులు అందులో పడే ప్రమాదం ఉంది. లోతుగా తవ్వడం వల్ల నీరు అడుగంటిపోయే అవకాశం ఉందని పలువురు రైతు లు ఆందోళన చెందుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

చెరువు మట్టి విషయంలో ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. తవ్వకాలపై పరిశీలించాలని అధికారులను ఆదేశిస్తా. తవ్వకాలు చేపట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే వారిపై కేసులు నమోదు చేస్తాం.

- శ్రీనివాస్‌రెడ్డి, ఇరిగేషన్ ఈఈ

బెల్టుషాపుల కట్టడికి కఠినచర్యలు తీసుకోవాలి

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఎక్కడా బెల్టుషాపుల కట్టడికి కఠినచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పోలీసులను ఆదేశించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలీసులతో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండటం కోసం గ్రామాల్లో బెల్టుషాపులు, గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనను కఠినంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. బెల్టు షాపులు నిరోధించిన తర్వాత గ్రామాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొందని, ఆ వాతావరణాన్ని కొనసాగించేందుకు ప్రతినిత్యం ప్రయత్నిస్తానన్నారు. గ్రామాల్లో కొందరు దొంగచాటున బెల్టుషాపును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించి బెల్టుషాపులు నిర్వహించకుండా ఉక్కుపాదం మోపాలని పోలీసులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పేద ప్రజలపై భారం పడకుండా పరిసర గ్రామాల వాగుల నుంచి ఇసుకను ఉచితంగా అధికారులు అనుమతులు ఇవ్వాలని ఫోన్ ద్వారా తెలియజేశారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన కంకరను మిల్లు యజమానులు తక్కువ ధరకు అందించాలని ఆయన కోరారు. వేర్వేరుగా జరిగిన ఈ సమావేశాల్లో ఎస్‌ఐ ఇరుగు రవి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నారబోయిన రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్‌రెడ్డి, నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, సైదులు, పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజాపాలనకు తిరుగులేదు : సామేలు



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేలు

శాలిగౌరారం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు తిరుగులేదని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండలం రామగిరి, శాలిలింగోటం గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే సామేలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. గూడు లేని ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్నారు. లబ్ధిదారులు ఇళ్లను సకాలంలో నిర్మించుకొని బిల్లులు పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కార్యదర్శి గూని వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, నాయకులు కట్టంగూరి సురేందర్‌రెడ్డి, గోపి, మంగదుడ్ల శ్రీనివాస్, శ్రీనివాస్, సత్తయ్య, సీవీరెడ్డి, మహేష్, కవిత, వెంకన్న, శంకర్, వీరస్వామి, శ్రీనివాస్, పుల్లయ్య, శివ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

చండూరు, జూన్ 26(ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయిలాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చండూరు ఎక్సైజ్ ఎస్‌ఐ కుర్మనాయక్ అన్నారు. చండూరు పట్టణంలోని డాన్‌బొస్కో కళాశాలలో గురువారం విద్యార్థులకు మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించేందుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిలబెడుతుందన్నారు. డ్రగ్స్‌కు అలవాటుకు పాల్పడిన వారిని 1908 నంబర్‌కు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విల్సన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవితాలను ఆగం చేసుకోవద్దు

కట్టంగూరు: మండలకేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీతో పాటు మానవహారం చేపట్టి డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మునుగోటి రవీందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్స్ రహిత నల్లగొండ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో అంబటి అంజయ్య, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

టీబీ రహిత దేశంగా నిలపాలి



ఉరుమడ్లలో టీబీ పరీక్ష చేస్తున్న వైద్యసిబ్బంది

చిట్యాలరూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు టీబీ వ్యాధి రాకుండా అవగాహన కల్పిస్తున్నామని టీబీ రహిత దేశంగా నిలపాలని చిట్యాల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఈసం వెంకటేశం, సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగ్‌రావు అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్లలో గురువారం టీబీ ముక్త్ భారత్ 100రోజుల కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమానికి హాజరైన 409మందికి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీని ముందస్తు నివారణతో సులభంగా తగ్గించవచ్చని వైద్య పరీక్షలతో మందుల ద్వారా వ్యాధిని తగ్గించవచ్చన్నారు. ఆస్పత్రిలో వైద్యులు నిర్వహించే పరీక్షల్లో టీబీ నిర్ధారణ పరీక్షలను నిర్వహించి తగు మందులు సలహాలు సూచనలందిస్తారని వైద్యుల సలహాలు తప్పక పాటించాలన్నారు. టీబీ నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని అవగాహనతోనే టీబీని అంతమొందించవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మాధవి, అజయ్, వెంకటరమణ, స్వరాజ్యలక్ష్మి, రిబిక, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలి

నల్లగొండరూరల్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి అన్నారు. మొదటి విడతగా ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారని, అర్హులైన పేదలు ఎందరో ఇళ్లు లేక ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అర్హుల జాబితా ఎంపిక చేయడం కోసం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీని కాంగ్రెస్ కార్యకర్తలతో నింపినట్లు ఆరోపించారు. భూమి లేని పేదలకు భూమి కొనుగోలు చేసి ఇస్తామని ఇచ్చిన మాట వెంటనే అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



దామెర భీమనపల్లి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ జహంగీర్

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

- మీ పిల్లల బాధ్యత, భవిష్యత్తు మాదే...

మర్రిగూడ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మీ పిల్లల బాధ్యత, భవిష్యత్తు మాదే ప్రభుత్వ పాఠశాలకు పంపించండి అని దామర భీమనపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఉదావత్ లచ్చిరాంనాయక్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం దామర భీమనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్య బోధించనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు ఉంటాయని, ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలకు ప్రభుత్వమే దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మీరు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి మాకు సహకరిస్తే మీ పిల్లల భవిష్యత్తుకు పునాది వేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామస్థులు గ్రామపంచాయతీ కార్యాలయంలో మా పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ జహంగీర్ తన పిల్లలను దామర భీమనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడంపై ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాంనాయక్, సిబ్బంది జహంగీర్‌ను అభినందించారు.

సమాచారం

శాలిగౌరారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం



శేఖర్‌బాబు



శ్రీనివాస్

శాలిగౌరారం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ శాలిగౌరారం 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా గుజిలాల్ శేఖర్‌బాబు, ప్రధాన కార్యదర్శి దామెర్ల శ్రీనివాస్, కోశాధికారి గుండు పరమేష్, ఉపాధ్యక్షులు దునక వెంకన్న, యంగలి రామకృష్ణగౌడ్, క్లబ్ గ్యాట్ కో ఆర్డినేటర్లు డెంకల సత్యనారాయణ, చామల మహేందర్‌రెడ్డి, రామడుగు వెంకట్రామశర్మ, ఆకవరం అశోకాచారి, రాపాక రాజు, మారోజు వెంకటాచారి, కప్పల శ్రీకాంత్, మహిళా కోర్డినేటర్‌గా గండూరి విజయలక్ష్మి తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, ఎర్ర శంభులింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా వెంకట్‌రెడ్డి



వెంకట్‌రెడ్డి

కేతేపల్లి, మే 26(ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల అధ్యక్షుడిగా మండలంలోని కొండకిందిగూడెం గ్రామానికి చెందిన దోనాల వెంకట్‌రెడ్డి రెండోసారి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు పులుసు శేఖర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శిగా ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన గుండాల వెంకన్నను నియమించారు.

వ్యాపార కేంద్రాలుగా మారిన ప్రైవేట్ పాఠశాలలు

చిట్యాల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ పాఠశాలలు వ్యాపారకేంద్రాలుగా మారుతున్నాయని ఏబీవీపీ నగర కార్యదర్శి కొంపెల్లి సూర్య విమర్శించారు. గురువారం చిట్యాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు విక్రయిస్తున్నారని తెలిపారు. ఎంఈవో పుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఛత్రపతిచౌహాన్, హనుమాన్, గణేష్, శివ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి

మునుగోడురూరల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విశాలమైన తరగతి గదులు, ఆట వస్తువులు, మంచి గ్రంథాలయం కంప్యూటర్ శిక్షణ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని, వాటిని ఉపయోగించుకొని, విద్యార్థులు ఉన్నతస్థాయిలో రాణించాలని హెచ్‌ఎం తాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం విద్యార్థులకు టై, బెల్ట్, షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడి ఉండగా ఫీజులు ఎందుకు దండగ మన పిల్లలను మన ఊరు బడిలోని చదివిద్దామని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని అన్నారు. మన పాఠశాలలో కంప్యూటర్ విద్య బోధనతో పాటు అత్యధిక సదుపాయాలతో సైన్స్ ల్యాబ్ విశాలమైన ఆటస్థలం, అన్ని హంగులతో కూడిన మంచి పాఠశాల వాతావరణం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, పెరిక నరసింహ, ఉయ్యాల యాదయ్య, దత్తేశ్వర్, వెంకటేశ్వర్లు, విలియం రాజు, తెలుగు ఉపాధ్యాయుడు గేర నరసింహ, లింగమ్మ, వెంకన్న, రాఘవేందర్, మహేష్, అంజిలమ్మ, అంజయ్య, సావిత్రమ్మపాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతంతోనే సమాజాభివృద్ధి

కనగల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాల బలోపేతంతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని ఎంపీవో సుమలత అన్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ మహిళ సంఘాల సభ్యులకు గురువారం మండల సమాఖ్య కార్యాలయంలో ఒక రోజు శిక్షణను నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా సంఘాల విధులు బాధ్యతలు, రుణాలు తీసుకోవటం, చెల్లించటం తదితర అంశాలపై శిక్షకులు నాగలక్ష్మి, ఉషారాణి సభ్యులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, కార్యదర్శి గీత, కోశాధికారి సుచిత్ర, ఏపీఎం సంకుహరి, సీసీలు వసంత, ప్రభాకర్, విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది లలిత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాజం గర్వించే విధంగా ఉన్నతస్థాయికి ఎదగాలి

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించి సమాజం గర్వించే విధంగా ఎదగాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో గురువారం రిటైర్డ్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పాదూరి ఇంద్రసేనారెడ్డి కుమారుడు సుశ్వీత్‌రెడ్డి (ఎన్ఆర్ఐ) ఆర్థిక సహకారంతో పట్టణంలోని ఆర్జాలబావికి చెందిన నిరుపేద బీటెక్ విద్యార్థిని టి.సింధూజకు ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అవసరాల కోసం ఈ ల్యాప్‌టాప్ అందించడం అభినందించదగిన విషయమన్నారు. సింధూజ ఉన్నత చదువులు చదివి పేద విద్యార్థులకు సహాయం చేసే స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాదూరి ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం లాభదాయక పంట



సదస్సులో మాట్లాడుతున్న డివిజన్ మేనేజర్ నరేందర్

కేతేపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మూడేళ్లు కష్టపడితే 30 ఏళ్ల పాటు దిగుబడినిచ్చే ఆయిల్‌పాం సాగు రైతులకు లాభదాయకమైనదని పతంజలి సంస్థ నకిరేకల్ డివిజన్ మేనేజర్ నేలపట్ల నరేందర్ అన్నారు. మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో మోదుగు దామోదర్‌రెడ్డి ఆయిల్‌పాం క్షేత్రంలో గురువారం నిర్వహించిన నకిరేకల్ డివిజన్ స్థాయి ఆయిల్‌పాం సాగుపై అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. ఆయిల్‌పాం సాగులో చీడపీడలు, అడవి జంతువులు, కోతుల బెడద ఉండదని అన్నారు. ఆయిల్‌పాం సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో డ్రిప్, ఆయిల్‌పాం మొక్కలు అందించడంతో పాటు నిర్వహణ ఖర్చుల కింద ఎకరాకు రూ.4200 చొప్పున నాలుగేళ్ల పాటు అందిస్తుందని తెలిపారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే మొక్కలు నాటిన నాలుగేళ్ల నుంచి ఏటా 8 నుంచి 12 టన్నుల వరకు దిగుబడి సాధించవచ్చని అన్నారు. ఆయిల్‌పాం గెలల విక్రయంలో దళారుల ప్రమేయం ఉండదని పేర్కొన్నారు. ఆయిల్‌పాం మొక్కల మధ్య అంతర పంటలు సాగు చేయడం వల్ల మూడేళ్ల పాటు రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పతంజలి ఫీల్డ్ సిబ్బంది తిరుగుడు రామకృష్ణ, విక్రమ్, నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

కేతేపల్లి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని పలువురు సూచించారు. పది, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కొర్లపహాడ్ ఆదర్శ పాఠశాలకు విద్యార్థులకు గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్థికసాయం అందజేశారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన జెర్రిపోతుల హారికకు మండలంలోని చీకటిగూడెం గ్రామానికి చెందిన వెంబడి చిరంజీవిమాధవి దంపతులు రూ.3వేలు, అదే గ్రామానికి చెందిన బాసాని భిక్షపతి రూ.వెయ్యి నగదు ఆర్థిక సాయం అందించారు. అలాగే ఇంటర్ ఫస్టియర్‌లో మంచి మార్కులు సాధించిన ఎరుకల ప్రణవికి చీకటిగూడెం మాజీ ఎంపీటీసీ నర్మదానగేశ్వరరావు దంపతులు రూ.2 వేలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మమత, పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

శాలిగౌరారం: విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రిటైర్డ్ బ్యాంక్ అధికారి చామల నర్సింహారెడ్డి కోరారు. శాలిగౌరారంలోని జడ్పీ హైస్కూల్‌లో ఐఏఎస్ అధికారి స్వర్గీయ చామల వెంకటనర్సింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సమావేశానికి చామల నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. గత విద్యా సంవత్సరం పదవ తరగతిలో అధిక మార్కులు సాధించి బాసర ఐఐటీలో సీటు సాధించిన బొడ్డు యజ్ఞశ్రీకి, ఎస్‌ఎస్‌సీలో ఉత్తమ మార్కులు సాధించిన మొలుగురి కావేరి, మొలుగురి రూప, చింతకాయల విజయ్ నగదు పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కోట మల్లయ్య, స్కూల్ చైర్మన్ జమ్ము శ్రీలత, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, యాదగిరిరెడ్డి, అంజయ్య, శంకర్, ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర్లు, వి.రామచంద్రయ్య, ఫజల్‌పాషా, పి.సైదిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసిన ఓర్వలేక అసత్య ఆరోపణలు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దేవదాస్

చిట్యాల, జూన్ 26(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే లింగయ్య అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ విమర్శించారు. చిట్యాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని చిన్నకాపర్తిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న ప్రైవేట్ వ్యక్తుల నుంచి అధికారులు నిబంధనల ప్రకారం నోటీసులు ఇచ్చి తిరిగి భూమిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరి సొంత భూములు లాక్కోలేదని, స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మాజీ ఎమ్మె ల్యే రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సు, పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, నాయకులు కాటం వెంకటేశం, ఏర్పుల పరమేశం, అద్దెల లింగారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


కేతేపల్లిలో కురిసిన వర్షం

- పత్తి పంటకు జీవం



కేతేపల్లిలో కురుస్తున్న వర్షం

కేతేపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం రాత్రి, గురువారం ఓ మోస్తరు వర్షం కురిసింది. రోహిణి కార్తెలో ఆ తర్వాత మృగశిర కార్తెలో అంతంతమాత్రంగా కురిసిన వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పత్తి విత్తనాలు నాటారు. ఆ తర్వాత సరైన వర్షాలు లేకపోవడంతో పూర్తి స్థాయిలో పత్తి విత్తనాలు మొలకెత్తలేదు. మరోవైపు వారం రోజులుగా వీచిన తీవ్రమైన వేడిగాలులకు మొలిచిన పత్తి మొక్కలు సైతం వాడుముఖం పట్టాయి. ఈ క్రమంలో రైతులు వరుణిడి కరుణ కోసం ఆకాశం వైపు చూస్తున్న తరుణంలో బుధవారం సాయంత్రం, గురువారం వర్షపు జల్లులు కురిశాయి. దీంతో పత్తి మొలకలకు ప్రాణం పోసినట్లయింది. గురువారం రోజంతా ఆకాశం మేఘావృతమై ఉండటంతో పత్తి పంట మొలకెత్తని రైతులు తిరిగి మరోమారు పత్తి విత్తనాలు నాటే పని చేపట్టారు.



చికెన్ ధరలు	
లైవ్	125
డ్రెస్	180
స్కిన్‌లెస్	210
గుడ్లు డజన్	72
ఉష్ణోగ్రత	
గరిష్ఠం	35.0
కనిష్ఠం	22.0

కృష్ణా జలాలను చౌటుప్పల్, నారాయణపురానికి మళ్లించాలి
● మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి 6

గంజాయి ముఠా అరెస్టు
● 4.46కేజీల గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం

ఇన్‌చార్జి మంత్రికి కీలక బాధ్యతలు

- స్థానిక ఎన్నికల్లో 90శాతం విజయం సాధించడమే లక్ష్యం
- పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల జాబితా ఖరారుపై సీఎం సూచనలు
- ఉమ్మడి జిల్లా మంత్రులతో కలిసి పార్టీని దూకుడుగా తీసుకెళ్లే వ్యూహం



నల్లగొండ, జూన్ 26(ఆంధ్రజ్యోతిప్రతినిధి): ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమితులైన దళిత అభివృద్ధి, మైనార్టీ సంక్షేమశాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. కాంగ్రెస్‌కు కంచుకోటగా పేరున్న జిల్లాలో సీనియర్ మంత్రులతో పాటు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సమన్వయం చేయడం, పార్టీ సంస్థాగత కమిటీలు, నామినేటెడ్ పదవులకు అభ్యర్థుల జాబితా రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఆదేశించడంతో కీలకమైన నియామకాలపై ఆయన దృష్టిసారించాల్సి ఉంది. అదేవిధంగా రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు 90శాతం గెలుపొందేలా వ్యూహాన్ని రూపొందించి అమలు చేయాలని సీఎం, పార్టీ అధిష్ఠానం జిల్లా ఇన్‌చార్జి మంత్రులపై బాధ్యత పెట్టడంతో వాటి అమలుకు జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మణ్‌కుమార్‌కు కీలకమైన నల్లగొండ జిల్లా ఇన్‌చార్జిగా నియమించడం ఆయన సమర్థతపై సీఎం, మంత్రులు, పార్టీ అధిష్ఠానానికి ఉన్న నమ్మకంగా పలువురు చెబుతున్నారు.

పార్టీ, నామినేటెడ్ పదవులపై పలువురి ఆశలు

ఉమ్మడి జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ 90 శాతం స్ట్రైక్ రేట్

మిగతా 7వ పేజీలో...

విశ్రాంతి తీసుకున్నా వెంటాడిన ప్రమాదం

కోదాడటౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ఓ గంజాయి కేసులో నిందితుడిని పట్టుకునేందుకు కారులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బుధవారం రాత్రి బయల్దేరిన పోలీసులు మార్గమధ్యలో విజయవాడ-హైదరాబాద్ 65వ నెంబరు జాతీయ రహదారి చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద గంటపాటు విశ్రాంతి తీసుకున్నారు. ఆ తరువాత బయల్దేరగా, గురువారం సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలోని దుర్గాపురానికి చేరుకునే సమయంలో ముందు అతి వేగంగా వెళుతున్న లారీ ఒక్కసారిగా ఎడమ నుంచి కుడి వైపునకు వచ్చింది. దీంతో లారీ వెనుకగా ఉన్న పోలీసు వాహనం లారీని ఢీకొట్టింది. ఈ ఘటనతో కారులో ఉన్న ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. 6



సూర్యాపేట జిల్లా కోదాడ సమీపంలో జరిగిన ప్రమాదంలో నుజ్జయిన వాహనం

భవిత కేంద్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



జిల్లా కేంద్రంలో భవిత కేంద్రాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్

ఆదివాసీల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్



సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాదీ కార్యకర్తల సమ్మేళనంలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ రాంచందర్‌నాయక్, పాల్గొన్న ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, బీఎల్ఆర్

ఇందిరమ్మ ఇళ్లకు ధరాఘాతం

- పెరిగిన కూలి రేట్లు, నిర్మాణ సామగ్రి ధరలు
- లబ్ధిదారులపై ఆర్థిక భారం



భువనగిరి టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో అర్హులైన పేదల సొంత ఇంటి కల నెరవేరనుంది. దీంతో ఆయా కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతుండగా, ఈ పథకం ప్రారంభమైన వెంటనే పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు, కూలి రేట్లతో లబ్ధిదారులు ఆర్థిక భారానికి గురవుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.5లక్షలు సరిపోకపోవడం లేదని పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. చేసేది లేక ఇంటికోసం బంగారాన్ని తాకట్టు పెడుతుండగా, మరికొందరు అధిక వడ్డీతో అప్పు చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం ప్రభుత్వం ఇస్తున్న రూ.5లక్షలతో నివసించేందుకు సరిపడేలా ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోవచ్చని, అదనపు వసతుల పేరుతో అప్పులపాలు కావొద్దని సూచిస్తున్నారు.

పెరిగిన ధరలు

ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభమైన వెంటనే నిర్మాణ సామగ్రి ధరలు, తాపీ మేస్త్రీ, లేబర్ కూలి పెరిగింది. బిల్డర్స్ కూడా స్క్వేర్ ఫీట్ ధరలను పెంచారు. దీంతో లబ్ధిదారులపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. అలాగే బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు, వర్షాకాలం సమీపిస్తుండటంతో ఆ రాష్ట్రానికి చెందిన కూలీలు, తాపీ మేస్త్రీలు ఇటీవలే సొంత గ్రామాలకు పయనమయ్యారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వలస కూలీల్లో అధిక సంఖ్యలో ఉన్న బీహార్ వాసులు స్వగ్రామాలకు వెళ్తుండటంతో తాపీ మేస్త్రీల, కూలీల కొరత ఏర్పడింది. ఇదే అదనుగా ఒడిశా, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ తదితర రాష్ట్రాల వలస, స్థానిక కూలీలు రేట్లను పెంచేశారు.

తప్పని అప్పు

ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల్లో మెజార్టీ పేదలే. కొద్దిమంది మధ్యతరగతి ప్రజలు ఉన్నారు. ఇందిరమ్మ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నారు. 400-600 ఫీట్లలోపే ఇందిరమ్మ ఇంటిని నిర్మించాలని నిబంధనలు స్పష్టం చేస్తుండగా, ప్రభుత్వం ఇస్తున్న రూ.5లక్షలకు మరింత జోడిస్తే

మిగతా 6వ పేజీలో...

పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు ఇలా..

సామగ్రి	పాత ధర	కొత్తధర
దొడ్డుకంకర (ట్రక్కు)	రూ.1800	రూ.2500
సన్న కంకర (ట్రక్కు)	రూ.2800	రూ.3000
స్టీల్ (కిలో)	రూ.56	రూ.63
ఇసుక (టన్ను)	రూ.1400	రూ.1700
ఇటుక (ఒకటి)	రూ.7	రూ.8
లేబర్	రూ.800	రూ.1000
తాపీ మేస్త్రీ	రూ.1200	రూ.1300

● బిల్డర్లు నిర్మాణ సామగ్రి, నాణ్యత ఆధారంగా స్క్వేర్ ఫీట్‌పై రూ.200 వరకు ధర పెంచారు. తాపీ మేస్త్రీ స్క్వేర్ ఫీట్ ధరను రూ.20 నుంచి రూ.30 వరకు పెంచారు.

● ధరలు పెంచితే చర్యలు



పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అందరూ సహకరించాలి. కానీ ఉద్దేశపూర్వకంగా భవన నిర్మాణ సామగ్రి ధరలు పెంచితే కఠిన చర్యలు తీసుకుంటాం. తాపీ మేస్త్రీలు, లేబర్ పాత కూలీ రేట్లతోనే పనులు చేయాలి. అలాగే అదనపు నిర్మాణం పేరుతో అప్పులపాలు కావద్దు. ప్రభుత్వం ఇస్తున్న రూ.5లక్షలతో నివసించడానికి యోగ్యమైన ఇంటిని నిర్మించుకోవచ్చు. ఈ మేరకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ సామగ్రి ధరలను నిరంతరం పర్యవేక్షిస్తాం. ఎం.హనుమంతరావు, యాదాద్రి జిల్లా కలెక్టర్

రైతు భరోసాలో కోత

● రెండు, మూడు సర్వేనంబర్లు ఉంటే కొందరికి ఒకదానికే జమ
● కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం



6

వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతుభరోసా కింద తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లు విడుదల చేశామని ప్రభుత్వం చెబుతోంది. రైతులందరికీ ఎకరాకు రూ.6 వేల చొప్పున సాగుయోగ్యమైన భూమి మొత్తానికి రైతు భరోసా ఇచ్చామని పేర్కొంటోంది. ఉన్న భూమి మొత్తానికి ఇవ్వకుండా కొద్ది భూమికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని కొందరు రైతులు చెబుతున్నారు.
(ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

రూ.5800 మాత్రమే పడ్డాయి



నాకు 2.10 ఎకరాల పొలం ఉంది. గత సీజన్ రూ.12వేల పైచిలుకు రైతు భరోసా డబ్బులు అకౌంట్లో పడ్డాయి. ప్రస్తుత సీజన్‌లో 2.10 ఎకరాల పొలానికి కేవలం రూ.5800 మాత్రమే జమ అయ్యాయి.
లోడి మణికంఠ, రైతు, ఆత్మకూరు(ఎం)

● మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలనా దినోత్సవం సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న యువకులు, విద్యార్థులు. ఈ ర్యాలీలో మంత్రి కోమటిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, తదితరులు పాల్గొన్నారు.

అసైదులా హారతి

● నేటి నుంచి మొహర్రం ● జూలై 6న అసూర



నిరంతర శ్రమతోనే విజయాలు

● కలెక్టర్ ఇలా త్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నిరంతర శ్రమతోనే విజయాలు సాధ్యమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఎంజీయూ, 21సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పోటీ పరీక్షల శిక్షణ కార్యక్రమాన్ని వీసీ అల్తాఫ్ హుస్సేన్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చంచల స్వభావాన్ని వీడి స్పష్టమైన అవగాహన, నిరంతర పరిశ్రమతో విజయాలు అందుకోవాలన్నారు. వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతరం అధ్యయనంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం సంస్థ చైర్మన్ కృష్ణప్రదీప్, చీఫ్ మెంటర్ భవాని శంకరు మాట్లాడారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆలువాల రవి, స్టూడెంట్ వెల్ఫేర్, ఇండస్ట్రీ కనెక్ట్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సిహెచ్.సుధారాణి, కె.అరుణప్రియ, ప్రేమ్‌సాగర్, మద్దిలేటి, లక్ష్మీప్రభ, అనితాకుమారి, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా మూత వేసి

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆర్టీవో కార్యాలయాల్లో ఏసీబీ తనిఖీలు
నల్లగొండలో ముందస్తుగా దుకాణాలు మూసేసిన ఏజెంట్లు



రాష్ట్రంలో ఏసీబీల తనిఖీల నేపథ్యంలో నల్లగొండలో దుకాణాలు మూసివేసిన ఏజెంట్లు

నల్లగొండ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 18 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు రవాణాశాఖ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించిన నేపథ్యంలో నల్లగొండతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆర్టీవో కార్యాలయం వద్ద ఉన్న ఏజెంట్లు తమ దుకాణాలు(ఆఫీస్‌లు) మూసివేసి వెళ్లిపోయారు. ఇతర ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఆర్టీవో కార్యాలయంలో వివిధ పనులపై తిరుగుతున్న ఏజెంట్లను పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. దీంతో గురువారం నల్లగొండలోని కార్యాలయం ఎదుట ఉన్న ఏజెంట్లు సైతం తమకు ఇబ్బందులు తలెత్తుతాయని భావించి వారి వారి కార్యాలయాలను మూసి వేశారు. ఆర్టీవో కార్యాలయంలోకి ఏజెంట్లు వెళ్లిన సమయంలో ఏసీబీ అధికారులు వస్తే అదుపులోకి తీసుకోవడమే కాకుండా వారి వద్ద ఉన్న ఫైళ్లను, డబ్బులను కూడా స్వాధీనం చేసుకునే అవకాశాలు ఉంటాయి. దీనికి తోడు ఏజెంట్ల కార్యాలయాలపై కూడా దాడులు చేస్తారని తెలియడంతో వారు దుకాణాలు మూసి వెళ్లిపోయారు. కొద్ది రోజుల క్రితం దామరచర్ల మండలం వాడపల్లి చెక్‌పోస్టు వద్ద ఏసీబీ అధికారులు తనిఖీలు చేసిన సమయంలో జిల్లాలోని ఆర్టీవో కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఉన్నతాధికారుల నుంచి సమాచారం సేకరించినట్లు చర్చ సాగింది. ఆ సమయంలో సైతం ఏజెంట్లు ఆర్టీవో కార్యాలయంలోకి వెళ్లకుండా జాగ్రత్తపడ్డారు. వాస్తవానికి కార్యాలయం ఎదుట ఉన్న ఏజెంట్లు వాహనదారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే గత కొన్నాళ్లుగా నల్లగొండలోని జిల్లా ఆర్టీవో కార్యాలయంలోకి డీటీసీ శ్రీవాణితో పాటు డీటీవో లావణ్య ఏజెంట్లను కార్యాలయంలోకి అనుమతించకుండా అడ్డుకట్ట వేసి శాఖపర చర్యలు తీసుకుంటున్నారు. వాహనదారులు ఏజెంట్లను ఆశ్రయించకుండా స్వయంగా వచ్చి కార్యాలయంలో లైసెన్సులతో పాటు ఆర్సీలు, ఇతర పనులు చేయించుకోవాలని, ఏజెంట్లకు డబ్బు ఇచ్చి ఆర్థికంగా నష్టపోవద్దని స్పష్టంగా చెబుతున్నారు. కేవలం ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులను చెల్లించి పనులు చేయించుకోవాలని సూచిస్తున్నారు. నాలుగైదు రోజులుగా మరింత సీరియస్‌గా ఏజెంట్లను కార్యాలయంలోకి అనుమతించకుండా నియంత్రిస్తూ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంపై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏజెంట్లు ఫీజులకు మించి అత్యధికంగా వసూలు చేస్తున్నట్లు డీటీసీ, డీటీవో దృష్టికి రావడంతో కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

ఆధార్ అప్‌డేట్ లేదని బస్సు నుంచి మహిళల దించివేత

- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వైనం
- వాస్తవం కాదంటున్న ఆర్టీసీ అధికారులు

నల్లగొండ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట, నల్లగొండల మధ్య మరొకసారి ఆర్టీసీ బస్సులో వింత సమస్య ఎదురైంది. కొద్ది రోజుల క్రితం ఇదే రూట్‌లో ఓ మహిళ కల్లును తీసుకువెళుతుండగా మహిళ కండక్టర్‌తో పాటు డ్రైవర్ బస్సు నుంచి ఆ మహిళను దించి వేశారు. దీంతో సదరు మహిళ బస్సుకు అడ్డంగా నిలబడి ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. తాజాగా గురువారం నాడు సూర్యాపేట, నల్లగొండల మధ్య ఓ బస్సులో ప్రయాణిస్తున్న చంటిబిడ్డ తల్లితో పాటు మరో ముగ్గురు మహిళలను ఆధార్ అప్‌డేట్ లేదంటూ బస్సు నుంచి దింపినట్లు సమాచారం. హైవేపై వారిని దించి వెళ్లడంతో వారు ఓ వీడియోను విడుదల చేశారు. చిన్న పిల్ల తల్లితో పాటు మరో ముగ్గురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. కండక్టర్ కావాలనే తమను హైవేపై దించి వేశాడని, ఈ హైవేపై ఎక్కువ సంఖ్యలో లారీలు వెళుతుంటే తాము ఇబ్బంది ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. ఆపరేషన్ అయిన మహిళ ఉన్నప్పటికీ ఇలా దించివేయడం ఎంత వరకు సమంజసమని, ఉచిత బస్సు తమను ఇబ్బందులకు గురి చేస్తోందని, ఇదేమి రాజ్యమంటూ ప్రశ్నించడం విశేషం. ఈ విషయంపై ఆర్టీసీ ఆర్ఎం జానిరెడ్డిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా తనకు కూడా వాట్సాఫ్ ఆ వీడియో వచ్చిందని అయితే అది నిజంగా జరిగిన సంఘటనలాగా కనిపించడం లేదన్నారు. ఈ విషయంపై తాను వాట్సాఫ్‌లో వీడియో చూడటం తప్ప ఫిర్యాదు ఏమీ రాలేదన్నారు. అయితే ఆధార్‌లో చిన్ననాటి ఫోటోలు ఉండటం వల్ల ఇబ్బందులు వస్తాయని, ఆధార్ కూడా సరిచేసుకోవాలన్నారు. ఒకవేళ కండక్టర్ ఆధార్ సరిగ్గా లేకున్నా, ఆధార్ కార్డు లేకున్నా ఉచిత ప్రయాణానికి అనుమతిస్తే వారి ఉద్యోగం పోయే ప్రమాదం ఉంటుందని దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు సరియైన ఆధార్ కార్డు ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ (కలెక్టరేట్), జూన్ 26 (ఆంధ్రజ్యోతి): భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 14లోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను సమీక్షిస్తామన్నారు. ఆర్డీవోలు దరఖాస్తులు ఎక్కువగా ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఫైళ్లను వెంటనే అదనపు కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో 45,313 దరఖాస్తులు వచ్చాయని, వీటన్నింటినీ ఆగస్టు 14 లోగా పరిష్కరించాలన్నారు. ముందుగా దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. అర్హత ఉన్న వాటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతీ దరఖాస్తుదారుకు నోటీసు జారీచేసి విచారణ నిర్వహించిన అనంతరం వారం రోజుల సమయం ఇచ్చి పరిష్కరించాలన్నారు. వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు నోటీస్ బోర్డులో అతికించాలన్నారు. మండలాల వారీగా ఇద్దరు సభ్యులతో ఉన్న కమిటీలను ఇదివరకే ఏర్పాటు చేశామని, ఈ కమిటీలను చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం దరఖాస్తుల్లో 15,000 మిస్సింగ్ సర్వే నంబర్లకు సంబంధించి ఉన్నాయన్నారు. వీటి పరిష్కారంకోసం మండలానికి మూడు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. తహసీల్దార్, సర్వేయర్, ఆర్ఐతో కూడిన ఈ మూడు బృందాలు సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేసేలా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

వేములపల్లి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కేంద్ర అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీ గురువారం ఆశా వర్కర్లతో కలిసి వైద్యాధికారి సుచరితకు సమ్మె నోటీసును అందజేశారు. ఆశావర్కర్లు బొంగర్ల సుజాత, కేసాని జయమ్మ, మంగమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి సీఐగా నవీన్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



కొండమల్లేపల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : కొండమల్లేపల్లి సీఐగా నవీన్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గతంలో నాంపల్లి సీఐగా పని చేసిన ఈయన మల్టీ జోన్ ఐజీ ఆఫీస్‌కు బదిలీ కాగా తాజాగా బదిలీపై కొండమల్లేపల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా పంచాయతీ కార్మికులు

దేవరకొండ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నేతలతో కలిసి శుక్రవారం ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ అధికారి అయూబ్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, వేతనాలు పెంచాలని ఆయన డి మాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు నెలకు రూ.26వేల వేతనాలు ఇవ్వాలని, పనికి తగ్గ సమాన వేతనం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జూలూరి వెంకట్రాములు, మల్లయ్య, వీరయ్య, సైదులు, దేవరాజ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



శాఖాపురంలో ఇంటి మంజూరు పత్రాలు అందిస్తున్న చైర్మన్ సత్యం

నిడమనూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని శాఖాపురం, ముకుందాపురం, ఇండ్లకోటయ్యగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు గురువారం ఆయన మంజూరు పత్రాలు అందించారు. అలాగే ఇంటి నిర్మాణాలకు ముగ్గుపోసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొండా శ్రీనివాస్‌రెడ్డి, ముంగి శివమారయ్య, చేకూరి వంశీ, మోసాల శ్రీను, భాగ్యలక్ష్మి, మల్లీశ్వరి, జేరిపోతుల దేవయ్య, సునిత, పోలేపల్లి శ్రీను, వెంకయ్య, అశోక్ పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : మండలంలోని కొల్ముంతలపహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులు నిర్ణీత వ్యవధిలోగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, మాడ్గుల యాదగిరి పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి



డీఈఓ శర్మకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మిర్యాలగూడ జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాల్లో అధిక ఫీజుల వసూలును అరికట్టాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడావత్ జగన్ కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో డీఏఓ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం, మండలాల పరిధిలో అనుమతులు లేకుండానే అనేక పాఠశాలలు కొనసాగిస్తున్నాయని, అనుమతుల్లేని పాఠశాలలను వెంటనే మూసివేయాలని అన్నారు. పుస్తకాలను, స్కూల్ యూనిఫామ్స్‌ను స్కూల్స్‌లో అమ్ముతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బిస్మిల్లా, మోహన్, సర్దార్, రాజు, బన్ని, సిపాయి పాల్గొన్నారు.

పల్లెల్లో 'స్థానిక' ఎన్నికల సందడి

- ఎక్కడ చూసినా ఇదే చర్చ
- రిజర్వేషన్లపై మల్లగుల్లాలు

(ఆంధ్రజ్యోతి -నిడమనూరు)

రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. పల్లెల్లో ఎక్కడ చూసినా ఎన్నికల పైనే చర్చించుకుంటున్నారు. మండలంలో 29 గ్రామ పంచాయతీలు, 13 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనేక మంది ఆశావహులు ఉత్సాహం చూపిస్తున్నారు. జూలైలో స్థానిక ఎన్నికలు జరుగుతాయని పలువురు మంత్రులు ప్రకటించడంతో పాటు ఇటీవల ప్రభుత్వ పథకాల అమలు తీరు చూస్తుంటే కచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ఖాయమనిపిస్తుంది. గ్రామాల్లో హడావుడిగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేయడంతో పాటు ఇంటి నిర్మాణాలకు ముగ్గుపోసి శంకుస్థాపన కూడా చేస్తున్నారు. అలాగే రైతుల ఖాతాలో రైతుభరోసా నిధులు జమ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు కేడర్‌కు సూచిస్తున్నారు. దీంతో ఆశావహుల సందడి కూడా జోరుగా కనిపిస్తుంది. నాయకులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార పార్టీ నాయకులు కూడా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. ముందు పంచాయతీ ఎన్నికలు ఎన్నికలు నిర్వహిస్తారా, పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తారా అనేది డైలమాలో ఉంది. రిజర్వేషన్లపై కూడా తలో విధంగా చర్చించుకుంటున్నారు. పాత రిజర్వేషన్లపై ఎన్నికలు నిర్వహిస్తారని కొందరు, బీసీ రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉన్న ందున కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలు ఉంటాయని మరికొందరు వాదిస్తున్నారు.



నిడమనూరు మండలంలో ఓటర్లు	
పురుషులు	17,635
మహిళలు	18,682
మొత్తం ఓటర్లు	36,318

రిజర్వేషన్లు ఇలా..

కాగా గతంలో నిడమనూరు ఎంపీపీ, జడ్పీటీసీ పదవులు రెండు జనరల్ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. 29 గ్రామ పంచాయతీల్లో 14 జనరల్‌కు, 8 బీసీలకు, 6 ఎస్సీలకు, ఒక పంచాయతీ ఎస్టీలకు రిజర్వ్ చేశారు. మండలంలో మొత్తం 36,318 మంది ఓటర్లు ఉండగా, ఇందులో పురుషులు 17,635 మంది కాగా మహిళలు 18,682 మంది ఉన్నారు. పురుషుల కంటే 1,047 ఓట్లు మహిళలవి అధికంగా ఉన్నాయి. మండలంలోని అన్ని ఎంపీటీసీ స్థానాల్లోనూ. అన్ని కులాల్లోనూ మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. అదేవిధంగా ముగ్గురు ట్రాన్స్‌జెండర్లు కూడా ఉన్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో 13 ఎంపీటీసీలకు గాను బీఆర్ ఎస్ 8, కాంగ్రెస్ పార్టీ 5 స్థానాలను గెలుచుకున్నాయి. దీంతో ఎంపీపీ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకోగా జడ్పీటీసీ స్థానం మాత్రం కాంగ్రెస్ వశమైంది. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు 18, కాంగ్రెస్ 10 పంచాయతీలు గెలుచుకోగా నిడమనూరు మండల కేంద్రంలో మాత్రం ఇండిపెండెంట్‌గా బరిలో నిలిచిన మేరెడ్డి పుష్పలత ఘనవిజయం సాధించారు.

సమాచారం

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

తిరుమలగిరి(సాగర్), జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే టెన్త్, ఇంటర్‌లో హెచ్ఈసీ, సీఈసీ గ్రూపుల్లో ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని జడ్పీ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్ గురువారం తెలిపారు. తిరుమలగిరి ఉన్నత పాఠశాలలోని స్టడీ సెంటర్లో జూలై 15ఎవరకు అర్హత కలిగిన వారు పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివిధ కారణాలతో చదువు మధ్యలో మానివేసిన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 6300016466 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నిడమనూరు, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిడమనూరు క్లస్టర్ ఏఈవో దండెం విజయచంద్ర కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలకు ఫార్మర్ యూనిక్ ఐడీ కార్డు తప్పనిసరి చేసిందన్నారు. రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయానికి వచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు ఆధార్ కార్డుతో పాటు ఆధార్ నంబర్ లింకు అయిన ఫోన్‌ను కూడా తీసుకురావాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భగత్

హాలియా, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల కాలంలో అన్ని రంగాల్లో విఫలమైందని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శించారు. హాలియాలోని తన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన చూసి గ్రామాల్లో రైతులు, ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా సంబురాలు ఎందుకు నిర్వహిస్తున్నట్లో సమాధానం చెప్పాలని, గత మూడు కార్ల నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా మోసం చేసినందుకా ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే ఎకరాకు రూ. 15వేలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎకరాకు 12 వేలు ఇస్తూ రైతులు మోసం చేసినందుకా నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు వేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకు - ఓట్లకు మధ్య రైతు భరోసా వేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఎంత మభ్యపెట్టాలని ప్రయత్నించినా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించడం ఖాయమన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం కాదు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, నాయకులు పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, జటావత్ రవనాయక్, వడ్డే సతీష్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశ్వర్లు, జవ్వాజి వెంకటేశ్వర్లు, కామర్ల జానయ్య, నల్లగొండ సుధాకర్, మెరుగు రామలిగయ్య, ఉర్లగొండ వెంకటయ్య, నరేందర్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

మాజీ ఎంపీటీసీ పెద్దమ్మకు మండలి చైర్మన్ గుత్తా నివాళి



పెద్దమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

దేవరకొండ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని మైనంపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ హనుమంతు పెద్దమ్మ చిత్రపటం వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ హనుమంతు చంద్రన్నతోపాటు ఆయన సతీమణి పెద్దమ్మ బలహీన వర్గాలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. పెద్దమ్మ కుమారుడు హనుమంతు వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్‌ను పరామర్శించి ఓదార్చారు. చంద్రన్న కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఆయన వెంట మునిసిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్‌నాయక్, జాన్‌యాదవ్, కొలుకులపల్లి గెల్వయ్య, ఎన్ఎన్.చారి, శ్రీనివాస్‌గౌడ్, వంగాల ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.

హాలియా మునిసిపల్ కమిషనర్‌కు సన్మానం



హాలియా,జూన్26(ఆంధ్రజ్యోతి): హాలియా మునిసిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న రామదుర్గా రెడ్డి గ్రేడ్-3 నుంచి గ్రేడ్-2గా ఇటీవల ఉద్యోగోన్నతి పొందారు. దీంతో రామదుర్గారెడ్డిని మునిసిపల్, మెప్మా సిబ్బంది శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలను తెలిపారు .అన్ని విభాగాల సిబ్బంది, మెప్మా సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ అందజేత

అడవిదేవులపల్లి, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎస్టీ వసతిగృహం విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన నోట్ పుస్తకాలను, బెడ్‌షీట్స్ ట్రంక్ పెట్టెలను గురువారం వార్డెన్ పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందించే వసతులను సద్వినియోగం చేసుకుంటూ మంచి మార్కులు సాధించాలన్నారు. విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి



ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మిర్యాలగూడ టౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి, యువజన సంఘాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగిడి జీడయ్యయాదవ్, తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ విద్యాశాఖాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇష్టానురీతిన ఫీజులు నిర్ధారించుకుని విద్యను వ్యాపారంలాగా మార్చుతున్నారన్నారు. పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, నోట్ బుక్స్ యూనిఫామ్స్, టై, బెల్టులు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారన్నారు. ఎల్‌కేజీ, యూకేజీకే వేలాది రూపాయల ఫీజును నిర్ధారించిన అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదన్నారు. అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలపై తనిఖీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో గంగాధర్, ఉదయ్, రమేష్, సాంబయ్య, ఉపేందర్, నరేష్ పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉత్తమ ర్యాంకులు



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవో తదితరులు

మిర్యాలగూడ టౌన్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): కష్టపడి చదివితే ఉత్తమ ర్యాంకులు సాధించవచ్చని ఎంఈవో లావూరి బాలు అన్నారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రాఫిట్ షూ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మేటి ఫలితాలు సాధించవచ్చన్నారు. స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



మిర్యాలగూడలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, కళాశాల అధ్యాపకులు

దేవరకొండ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేద్దామని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా దేవరకొండలో పోలీస్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో డానియెల్, ఎంఈవో మాత్యునాయక్, దేవరకొండ సీఐ నర్సింహులు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు (ఎన్‌వీటీ,)డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవినాయక్, దేవరకొండ రూరల్ సీఐ బీసన్న, ఎస్ఐ నారాయణరెడ్డి ,కృష్ణవేణి, మునగాల కొండల్‌రావు డిగ్రీ కళాశాల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు. అంతకు ముందు దేవరకొండ బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు.

● అడవిదేవులపల్లి : మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు యాంటీ డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

● వేములపల్లి : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు ఆదర్శ పాఠశాల పాల్గొన్నారు.

● దామరచర్ల : మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భ ంగా ఎంపీడీవో అలివేలు మంగమ్మ, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు స్నేహం, మాదకద్రవ్యాలకు అలవాటుపడి జీవితాలను బుగ్గిపాలు చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బాలాజీ నాయక్, హెచ్ఎం బండా వెంకట్‌రెడ్డి, ఆర్ఐ ఠాగూర్ సురేంద్రసింగ్, ప్రత్యేక అధికారిని అరుణ, ఏపీఎం దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.



నిడమనూరులో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, యువత.

● పెద్దవూర : మండల కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకట్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : దుగ్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థులతో అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద ర్యాలీ నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి చౌరస్తా వరకు ప్లకార్డులతో ర్యాలీ తీసి మానవహారంగా నిలిచారు. కార్యక్రమంలో గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

● నిడమనూరు : మండల కేంద్రంలో గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంఈవో లావూరి వెంకన్న, ఎస్ఐ ఉప్పు సురేష్, ఆర్ఐ సందీప్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

● హాలియా: మండల కేంద్రంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా సీఐ దేవిరెడ్డి సతీష్‌రెడ్డి, మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని సూచించారు. వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కాకునూరి నారాయణగౌడ్, కుందూరు వెంకట్ రెడ్డి, ఎమ్ఈవో గుండా కృష్ణమూర్తి, ఎక్సైజ్ సీఐ కల్పన, కట్టెబోయిన అనిల్‌కుమార్, గౌని రాజా రమేష్ యాదవ్, వర్రె వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఇన్‌చార్జి సీఐ రాజు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, వి ద్యార్థులు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వర్‌రావునాయక్, ఎస్ఐ అజ్మీర రమేష్, ట్రైనీ ఎస్ఐ చిరంజీవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎక్సైజ్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం. శివకృష్ణ, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్, సివిల్ పోలీసులు విద్యార్థులకు పలు అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్, నాగరాజు, లావణ్య, పర్వీన్ పాల్గొన్నారు.

● మాడ్గులపల్లి : మండల కేంద్రంలో ఎస్ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● తిరుమలగిరి(సాగర్) : మండల కేంద్రంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున భారీ ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ వీరశేఖర్ కేజీబీవీ ఎస్ఓ కవిత, జడ్పీహెచ్ఎస్ పీడీ సత్యనారాయణ, షేక్ చినగాలిసాహెబ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● నాగార్జున సాగర్ : సాగర్ హిల్ కాలనీ బీసీ గు రుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సాగర్ సీఐ శ్రీను నాయక్ ఎస్ఐ ముత్తయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ రవికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమా గైడ్: మిర్యాలగూడ: శ్రీనివాస : సితారే జమీన్ పర్ / వెంకటేశ్వర: 8 వసంతాలు / రాఘవ: కుబేర / విక్రోస్: కుబేర, 8 వసంతాలు, దేవరకొండ : మనోజ్ : కుబేర మైత్రి వెంకటేశ్వర : 8 వసంతాలు